కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 25, జూన్ 2025 16 పేజీలు





ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

# రైతాంగానికే



గతంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారు

గత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదు..

రోడ్డున పడ్డ నిరుద్యోగులు..

2 లో..

నది జలాల వినియోగంపై చర్చకు సిద్ధం

18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల రూపాయల వ్యయం : సీఎం రేవంత్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్దంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి మంగళవారం పెగడపల్లి రైతు వేదిక నుంచి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుద్ధ సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించాలి..

జమ్మికుంట పోలీస్‌స్టేషన్ తనిఖీ..

సోలార్ సీసీ కెమరాలను ప్రారంభించిన సిపి గౌస్ అలం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించాలని సిపి గౌస్ అలం పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎసిపి వి మాధవి, సిఐ రామకృష్ణగౌడ్‌లు సిపికి పూలమొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సాయుధదళ పోలీస్ గార్డులు అందించిన గౌరవ వందనాన్ని పోలీస్ కమీషనర్ గౌస్ అలం స్వీకరించారు.



2లో


కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)
గంగాలూరు ఏరియా కమిటీ
ప్రెస్ రిలీజ్

## విచారణ అనంతరం మరణశిక్ష

పిల్లలను రహస్య సైనికులుగా ఏర్పాటు చేసినందుకే..

జన్ అధాలత్‌లో.. హతమార్చాం..

మావోయిస్టు గంగులూర్ ఏరియా కమిటీ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్‌తో పాటు అనేక ప్రాంతాలలో మావోయిస్టుల ఆచూకీ తెలుసుకునేందుకు ఇన్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకుని, దాడులు కొనసాగిస్తున్నారని, అందులో భాగంగానే బీజాపూర్ పెద్దకుర్మ గ్రామంలో గద్దర్ దినేష్ కుమార్ కుటుంబానికి గతంలో మావోయిస్టు పార్టీ 5-6 సార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, వారు పద్దతులు మార్చకుండా బీజాపూర్ ఎస్పి జితేందర్ యాదవ్..

2లో



## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

పెగడపల్లి, ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొస్టింగ్ పత్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి అందజేశారు.

16లో

# ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగానికే

### గతంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారు

### గత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదు

### రోడ్డున పడ్డ నిరుద్యోగులు..

### నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చ కు సిద్ధం

### 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయల వ్యయం : సీఎం రేవంత్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్దంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి మంగళవారం పెగడపల్లి రైతు వేదిక నుంచి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుద్ధ సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డ లు కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ నినాదాలతో పశువులు బాసారని అన్నారు. భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని అన్నారు. రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని అన్నారు. రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం విమర్శించారు. గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో



ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాల చే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితులను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని అన్నారు.గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్దతి కాదని అన్నారు. రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. ..

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ

9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర , బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను స్వాతంత్రం వచ్చిన తర్వాత తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకోర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిం దని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు.

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను రహస్య సైనికులుగా ఏర్పాటు చేసినందుకే..

### జన్ అధాలత్‌లో.. హతమార్చాం.. మావోయిస్టు గంగులూర్ ఏరియా కమిటీ.

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్‌తో పాటు అనేక ప్రాంతాలలో మావోయిస్టుల ఆచూకీ తెలుసుకునేందుకు ఇన్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకుని, దాడులు కొనసాగిస్తున్నారని, అందులో భాగంగానే బీజాపూర్ పెద్దకుర్మ గ్రామంలో గద్దర్ దినేష్ కుమార్ కుటుంబానికి గతంలో మావోయిస్టు పార్టీ 5-6 సార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, వారు పద్దతులు మార్చకుండా బీజాపూర్ ఎస్పి జితేందర్ యాదవ్ గద్దర్ మోడియం దినేష్ నాయకత్వంలో కొంతమంది విద్యార్థులను, వారి పిల్లలను రహస్య సైనికులుగా చిన్న చిన్న బృందాలుగా తయారు చేసి, సమాచారం సేకరిస్తూ, గ్రామాలలో తిప్పుతుండడగా వారిని పట్టుకుని, విచారణ చేసి అనంతరం మోడియం జంగు, మోడియం సోహెల్, మాద్వి అనిల్‌లను జన్ అదాలత్‌లో వారికి మరణశిక్ష విధించడం జరిగిందని, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) గంగులూర్ ఏరియా కమిటీ మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇన్‌ఫార్మర్లకు గతంలో చాలాసార్లు కౌన్సిలింగ్ ఇచ్చామని, వారిలో మార్పురాలేదని, వారు మావోయిస్టు పిఎల్జిఏపై దాడి చేయాలని పోలీసులకు చాలాసార్లు పార్టీ సమాచారం ఇచ్చినందుకే వారిని పట్టుకుని, జన్ అదాలత్‌లో చంపడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం పోలీస్ అధికారి జితేందర్ యాదవ్ గద్దర్ దినేష్, మనిష్, సంతోష్‌ల హత్యలకు వారే బాధ్యులు అవుతారని, ఇలాంటి ఎవరు చేసిన అదే శిక్ష పడుతుందని మావోయిస్టు ఏరియా కమిటీ తమ లేఖలో హెచ్చరించింది. మోడియం జంగుకు పోలీసులు 25వేల రూపాయలు ఇచ్చారని, కొన్నిరోజుల తర్వాత ఎస్పికి 25వేల రూపాయలు ఇవ్వవల్సి ఉంది. అని ప్రచారం చేసుకుని, దేశద్రోహి డానిష్, జుగుకు బ్యాంకులో కొంత డబ్బు ఉంచుతానని అతను హామీ ఇచ్చినట్లు మోడియం సోమల్‌కు రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి, 10వేల రూపాయలు ఇచ్చి ఒక చిన్న బృందంలో ఉంచారని లేఖలో పేర్కొన్నారు. మాద్వి అనిల్ ఈ బృందంలో సభ్యుడుకాగా, అతినితో పాటు మరో పది మంది ఉన్నారని, వారిని కూడా పట్టుకుని, జన్ అదాలత్‌లో కౌన్సిలింగ్ ఇచ్చి, విడిచిపెట్టడం జరిగిందన్నారు. ఇంటలిజెన్స్ కాన్ఫిడెన్షియల్ ద్వారా మావోయిస్టు పార్టీ వర్గాలకు విజ్ఞప్తి చేయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. ఇన్‌ఫార్మర్లు ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకండి, మీ సొంత జీవతం కోస ఆలోచించండి. ప్రభుత్వాలు హక్కులు లాక్కుంటున్నారు. దేశ సంపదను భూస్వాములకు, బ్రోకర్లకు అవినీతి రాజ్య పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు అప్పగిస్తున్నారని లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది. హిందూత్వ ఫాసిస్టు ప్రభుత్వనికి వ్యతిరేకంగా పోరాడాలంటూ ఆపరేషన్ కగార్‌ను ప్రజా ఉద్యమంద్వారా ఓడిస్తామని మావోయిస్టు పార్టీ గంగులూర్ ఏరియా కమిటీ తమ లేఖలో పేర్కొంది.

## సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించాలి..

### జమ్మికుంట పోలీస్‌స్టేషన్ తనిఖీ..

### సోలార్ సీసీ కెమరాలను ప్రారంభించిన సిపి గౌస్ అలం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించాలని సిపి గౌస్ అలం పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎసిపి వి మాధవి, సిఐ రామకృష్ణగౌడ్‌లు సిపికి పూలమొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సాయుధదళ పోలీస్ గార్డులు అందించిన గౌరవ వందనాన్ని పోలీస్ కమీషనర్ గౌస్ అలం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన 14 కూడళ్లలో సోలార్ విద్యుత్‌తో పనిచేసే 14 సీసీ కెమెరాలను పోలీస్ కమీషనర్ గౌస్ అలం ప్రారంభించారు. ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసందానించబడి 24గంటల పాటు దృశ్యాల చిత్రీకరణ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు సిఐ రామకృష్ణగౌడ్ తెలిపారు. భవిష్యత్తులో పట్టణంలోని మరికొన్ని చోట్ల సోలార్‌తో పనిచేసే విద్యుత్ కెమెరాల సంఖ్యను పెంచుతామని సిఐ రామకృష్ణ వెల్లడించారు. ఈ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సిఐ రామకృష్ణను సిపి గౌస్ అలం అభినందించారు. పోలీస్ స్టేషన్‌లో హాజరై ఉన్న సిబ్బందిని వారు చేసే పరేడ్‌ను పరిశీలించి, పరసరాలను పరిశీలించారు. సిబ్బందికి కేటాయించిన కిట్లను సిపి తనిఖీ చేసి, రెయిన్ జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని, పోలీస్ కమీషనర్ సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న మోటర్ వాహనాల వివరాలను కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో హాజరులో ఉన్న సిబ్బందితో డ్యూటికి సంబంధించిన అనేక విషయాలు మాట్లాడి వారికి కేటాయించిన విధులు రికార్డుల నిర్వహణ, సీసీటిఎన్ఎస్‌లో నమోదు అయిన కేసుల వివరాలను సక్రమంగా పొందుపర్చాలని పోలీస్ కమీషనర్ గౌస్ అలం సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించి, సిసిటిఎన్ఎస్ 2.0 పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం ఈ- సామాన్ల జారీ, టిఎస్-కాఫ్, హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-సాక్షం, టెక్ వాడడం, ఐరాడ్ దర్పాణ్, సిఈవైఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థికేతర, ఆర్థిక నేరాలు, సిడిఆర్, పోర్టబుల్, ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్మ్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటని రోజు వారి విధుల్లో విరివిరిగా వినియోగించాలని పోలీస్ కమీషనర్ గౌస్ అలం పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. వాటికి గల కారణాలను సిపి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి, తెలుసుకుని, విజుబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిపి ఆదేశించారు. జిల్లాలోని రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి, వాటిని గ్రామ పోలీస్ అధికారులను కేటాయించడం జరిగిందన్నారు. కొత్తగా పోలీస్ విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు కమీషనర్ పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డుల నిర్వాహణ, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్ పెట్రోలింగ్, సామాన్లు వంటి విధులను, సీనియర్ల ద్వారా అడిగి తెలుసుకోవాలని కమీషనర్ గౌస్ అలం వివరించారు. పోలీస్ అంటే నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన, తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరిషీటర్లపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు నిశితంగా గమనించాలని ఆధేశించారు. ప్రతినెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి, నమోదు చేసుకోవాలని సిపి సిబ్బందిని ఆధేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎసిపి వి మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణగౌడ్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

**-ప్రతి హామీని అమలు చేస్తున్నాం**
**-70 లక్షల మంది రైతులకు రైతు భరోసా**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:





ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని వారంలో 70 లక్షల మందికి రైతు రైతు భరోసా డబ్బులు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుమాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో రైతు భరోసా విజయోత్సవాలు నిర్వహించారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. తహసీల్ చౌరస్తాలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి,సంబురాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి చిత్ర పటాలకు క్షీ రాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతాంగానికి అండగా నిలుస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ..స్వతంత్రం అనంతరం నాగార్జున సాగర్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ తో ఉత్తర తెలంగాణ సస్యశ్యామలమైంది.రైతులను అప్పుల ఊబి నుండి విముక్తి కల్పించేందుకు సోనియా గాంధీ ఏక మొత్తంలో లక్ష రూపాయలు మాఫీ చేసారు.రాష్టంలో రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా రైతులను రుణ విముక్తులను చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి రెండు లక్షలు రుణ మాఫీ చేయడంతో పాటుగిట్టుబాటు ధరను కల్పిస్తూ, బోనస్ అందిస్తోంది రైతులను ప్రోత్సహించేందుకు సన్న రకాలకు బోనస్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ రాష్ట్రం మాత్రమే.రైతు భరోసా పంట సాగు సమయంలో అందగతంలో పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురు చూసేవారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఖరీఫ్ పంట సాగు సమయానికి పెట్టుబడి సాయం 6000 కల్పించడం మొదటి సారి అని స్పష్టం చేశారు.ఒక కోటి 40 లక్షల ఎకరాల పంట సాగుకుతొమ్మిది రోజుల్లో తొమ్మిది వేలకోట్ల రూపాయలు 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కింది.రైతులతో పాటు రైతు కూలీలకు ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వెయ్యి చొప్పున ఏడాదికి 12000 చెల్లించడం హర్షణీయం.రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. వ్యవసాయానికి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ అమలుకు శ్రీకారం చుడితే గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితం కల్పించిన ఘనత రేవంత్ రెడ్డిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలు అతీతంగా రేషన్ కార్డు జారీ చేస్తున్నాం..ఇల్లు లేని నిరుపేద లను సొంత ఇంటి కల సాకారం చేసేందుకు ఇందిరమ్మ గృహ వసతి కింద ఇల్లు కేటాయిస్తున్నాం.రైతు భరోసా తో రైతు కళ్ళల్లో ఆనందం నింపిన సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..రైతులకు అండగా నిలుస్తుంది..స్వయంగా రైతును అయిన నేను రైతులకు అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తాను.

## మూడు రైతు వేదికల్లో సిఎం ప్రసంగం వీక్షించిన రైతులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ముత్తారం, మైదంబండ, ఖమ్మంపల్లి రైతు వేదికల్లో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని మంగళవారం రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. తెలంగాణ సచివాలయం నుంచి సిఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగం ఇచ్చారు. 9 రోజుల్లో 9 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకంలో కింద రైతుల ఖాతాల్లో జమా చేసినట్లు సిఎం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనూష, రైతులు పాల్గొన్నారు.

## గంపెడు ఆశతో గల్ఫ్ వెళ్లి శవమై ఇంటికి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

కుటుంబ పరిస్థితిని మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో గంపెడు ఆశతో గల్ఫ్ కు ప్రయాణమైన ఆశ జీవి ఇంటికి శవమై వచ్చిన సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డబ్బా గ్రామానికి చెందిన సాదుల అశోక్ 35 అనే యువకుడు గత ఎనిమిది నెలల క్రితం గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాకు వెళ్ళాడు. అక్కడ విదులు నిర్వహిస్తున్న క్రమంలో చాతిలో నొప్పి వస్తుందని చెప్పి ఒక్కసారిగా అక్కడికక్కడే హాలో కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. మృతుడికి భార్య గంగనర్సు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కాగా ఈ నెల 4 న మృతి చెందగా అప్పటి నుంచి కుటుంబ సభ్యుల రోదనలు చూపర్లను కంటతడి పెట్టించింది. కాగా మంగళవారం అశోక్ మృతదేహం ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తుల రోదనలు మిన్నంటి పోయాయి. భార్య రోదనల తో గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గల్ఫ్ లో మరణించిన అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఇబ్రహీంపట్నం మండలంలో రైతు నేస్తం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ,గోధుర్, ఇబ్రహీంపట్నం గ్రామాలలో రైతు నేస్తం కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని వీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత వానాకాలం సీజన్ కోసం రైతు భరోసా పథకం ద్వారా రాష్టంలోని దాదాపు 70 లక్షల మంది రైతులకు 9000 కోట్ల రూపాయలు పెట్టుబడి సహాయం అందించిన సందర్బంగా తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణం నుంచి బహిరంగ సభతో పాటు రాష్టంలోని వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ఏర్పాటు చేసిన రైతు వేదికలలో రైతులతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్,వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, వర్షకొండ మాజీ ఎంపీటీసీ వెంకట్, వ్యవసాయ విస్తీర్ణం అధికారులు వినోద్ సాగర్ రవళిక సాయికృప రైతులు నాయకులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళ పట్టివేత, కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో మంగళవారం రోజున పేకాట ఆడుతున్నరనే సమాచారం తో ఎస్సై సందెబోయిన శ్రీనివాస్ తన సిబ్బందితో వెళ్ళి విచారణ చేయగా గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి ఇంటి ముందు గల రేకుల షెడ్ ప్రక్కన పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో చిన్న పాపిరెడ్డి, రాజిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,,శోభన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రామ్ దివాకర్ రెడ్డిలు ఉన్నట్లు తెలిపారు. ఘటన స్థలం లో సోదాచేయగా వారి వద్ద దొరికిన రూపాయలు 11,470 దొరికినవని, వారందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఏఏ గ్రామాల్లో పేకాట ఆడుతున్నారో వారందరిపై పోలీస్ ప్రత్యేక నిఘా నడుస్తున్నదని అన్నారు.

# నేరాలు-దారుణాలు

## మంథనిలో వరుస దొంగతనాలు

**-భయాందోళనలో మంథని పట్టణవాసులు**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలో వరుస దొంగ తనాలు మంథని పట్టణ ప్రజలను భయాం దోళనకు గురి చేస్తున్నాయి. సోమవారం అర్ధరాత్రి దొంతుల వాడలోని వొళ్ళాల వెంకటేశ్వర్లు ఇంట్లో చోరీ జరిగింది. మంథని మండలం గద్దలపల్లి (ధర్మారం )లో ఇటీవల కందుకూరి లక్షి ్మ బాయి ఇంట్లో రెండు తులాల నగదు ఎత్తుకెళ్లారు. అది మరవకముందే మంథనిలో సోమవారం రాత్రి జరిగిన చోరితో పోలీసులకు సవాలుగా మారింది. వివరాల్లోకి వెళితే వొళ్ళాల వెంకటేశ్వర్లు పని నిమిత్తం హైదరాబాద్ కు ఇంటికి తాళం వేసి వెళ్లగా పగలు రెక్కి నిర్వహించిన దొంగలు రాత్రి ఇంట్లో చొరబడి వెండి, నగదు, లాప్టాప్, ట్యాబ్ సుమారు 95 వేల విలువ గల వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. ఏది ఏమైనాప్పటికీ మంథనిలో వరస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మంథని పట్టణంలో నిఘా నేత్రాలు లేకపోవడం వల్ల వరుస దొంగతనాలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు చొరవ తీసుకొని మంథని పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు పట్టణ వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. ఈనెల 20న రాత్రి సాయిరాం రైస్ మిల్లు దగ్గరలో రోడ్డుపై మోటార్ సైకిల్ (ఏపి 13 ఎస్ 7055)తో రోడ్డుపై గాయాలతో పడి ఉన్నాడు. పరిసర ప్రాంతాల్లో ఉండే కార్మికులు చూసి 108లో చికిత్స నిమిత్తం హుజురాబాద్ కు తరలించారు. ప్రథమ చికిత్సకు వరంగల్ ఎంజిఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. కాగా మృతుని వివరాలు తెలియదని, ఎవరికైనా తెలిసిన హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు.

## బిబిరాజ్పల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్య

గొల్లపల్లి-ప్రభాతవార్త :



గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు రాక పోవటం తెచ్చిన అప్పులు పెరిగిపోవటంతో మనస్థాపం చెందిన గొల్ల పల్లి మండలంలోని బీబీరాజ్పల్లి మాజి సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి శంకరయ్య(55) సోమవారం మధ్యాహ్నం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2023 లో అప్పులు తీసుకువచ్చి గ్రామంలో సి సి రోడ్లు నిర్మాణం చేశారు.వాటికి సంబంధించిన బిల్లులు రాకపోవటం అప్పులు పెరిగిపోవటం తో మనస్థా పానికి గురై సోమవారం మధ్యాహ్నం మామిడి తోటలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకొన్నాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.బిబిరాజ్పల్లి గ్రామ సర్పంచ్ గా మూడు సార్లు,ఉపసర్పంచ్ గా ఒకసారి గ్రామానికి సేవలు అందించారు.బిఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ ఉపాధ్యక్షునిగా ,మాజీ రైతు బంధు సమితి జిల్లా సభ్యులుగా పార్టీకి సేవలందించారు.

## ద్విచక్ర వాహనం డీకొని తీవ్రగాయాల

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనం ఢీకొని రోడ్డు పక్కన నడిచి వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దొంతపూర్ గ్రామానికి చెందిన బద్ది ఎర్రయ్య జగిత్యాల నుండి ధర్మారం వైపు వెళ్తున్నాడు. మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది నరేష్ నల్లగుట్ట వద్ద నుండి ఇంటికి వెళుతుండగా ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.వాహనదారుడికి తలకు గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు చికిత్స నిమిత్తం వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హైదరాబాద్ లో ఎన్ఆర్ఎస్సి, ఇస్రో సందర్శనకు మేడిపల్లి మండల విద్యార్థులు

**మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ హై స్కూల్స్ నుండి 40 మంది విద్యార్థులు హైదరాబాద్ లోని ఇస్రో విభాగమైన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ములుగు ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ను సందర్శించారు. ప్రతి పాఠశాల నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హైదరాబాద్ మీటింగుకు వెళ్తూ మార్గమధ్యంలో కొమురవెల్లి వద్ద విద్యార్థులను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపి, విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించారు. ఎన్ఆర్ఎస్సి లో విద్యార్థులకు స్పేస్ రంగంలో జరుగుతున్న వివిధ మిషన్స్, ఉపగ్రహాలు వాటి డేటా ఎలా ప్రాసెస్ చేస్తారోభారత అంతరిక్ష పరిశోధనల గురించి అక్కడి శాస్త్రవేత్తలు వివరించారు. ములుగు ఫారెస్ట్ కాలేజీ లో వివిధ అటవీ శాఖల గురించి అక్కడి ప్రొఫెసర్ లు విద్యార్థులకు వివరించారు. మన విద్యార్థులు భవిష్యత్ లో శాస్త్ర సాంకేతిక రంగాలలో మంచి స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి స్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనతో ఈ వినూత్న



కార్యక్రమానికి మన ఊరు ఫౌండేషన్ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ మ్యాదం వినోద్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, సీనియర్ నాయకులు మునుగూరి గణేష్, మన ఊరు అసోసియేషన్ అధ్యక్షులు వెల్మ నవీన్ రెడ్డి, ఎఈఓ ఆకుల లక్ష్మీ ్మనరసయ్య, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రైతులకు వీడియో కాన్ఫరెన్స్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని పైడిమడుగు, మోహన్ రావుపేట, ఐలాపూర్ రైతు వేదికలలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ 9 రోజులలో 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా రైతుల అకౌంట్స్ లో జమ చేసామన్నారు.కోరుట్ల మండలం లో 11875 మంది రైతులకు గాను రూ. 13,44,19,386 రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ జాల రాజం, రైతులు కొంతం రాజం, పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్ రెడ్డి, బోలె నర్సయ్య, తిరుమల గంగాధర్, నర్సయ్య, మర్రిపల్లి జనార్దన్, ఆశిరెడ్డి రాజేశం, నెమిల్ల రామ్ మోహన్, దుంపల అశోక్, అతిక్, సాయిదు గంగాధర్, తేలు రాజ్కుమార్, ఇంద్రల హరీష్, సహదేవ్, ఐకెపి సీసీ లావణ్య, ఏఈఓ లు శ్రీహరి, ఫమీన, నరేష్, రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు నో చెప్పండి.. దూరంగా ఉండండి...

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



డ్రగ్స్ కు నో చెప్పండి దూరంగా ఉండండి అంటూ పట్టణంలోని కేరళ హైస్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎస్ఐ రామచంద్రం, ఏఎస్ఐ సత్తయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత ఎదుర్కొనే సమస్యలు, డ్రగ్స్ నివారణ పట్ల అవగాహన కల్పించామన్నారు. అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. బారీ ప్రిన్సిపాల్ సెలినా బారీ, చైర్మెన్ హది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఛలో ఇందూర్ ను విజయవంతం చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



ఇందూర్ జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా వస్తున్నారని, ప్రారంభం అనంతరం రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని నియోజకవర్గ రైతులు, ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా, ఇందూర్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి లకు కోరుట్ల నియోజకవర్గం రైతుల పక్షాన,ప్రజల పక్షాన, ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

# పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూల్, కాలేజ్ కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని, పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోకి బస్సులు కావాలని, మరిన్ని రిక్వెస్ట్ స్టాప్ లు కావాలని అధికారులను కోరారు. పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆర్.ఏం రాజు, డివిఏం భూపతి రెడ్డి, కోరుట్ల డీఎం ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.కే (ఖత్రి) సమాజ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణ సోమవంశ సహసర్జన క్షత్రియ సమాజ్ పట్టణ అధ్యక్షుడిగా దొండి నందనాల్, ప్రధాన కార్యదర్శిగా శికారి గోపి కృష్ణ, కోశాధికారిగా జమామ్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఎస్.ఎస్.కే భవన్ లో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన వారిని మాజీ అధ్యక్షుడు గంటేడి ప్రభాకర్, శికారి విజయ్, గంటేడి శ్రీనివాస్, జమాన్ జ్యోతి శ్రీనివాస్, బచ్చువాల సంజీవ్, బాదం పురుషోత్తం,చావ్ల లక్షి ్మ నారాయణ, బచ్చుల కిషాన్, గంగామోహాన్ సన్మానించారు.

# టిపిసిసి సెక్రటరీగా నియమితులైన దుద్దిళ్ల శ్రీను బాబుకు సన్మానం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు టిపిసిసి సెక్రటరీగా నియమితులైన సందర్భంగా హనుమకొండ రాంనగర్ శ్రీ భువనేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబును టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము, విష్ణుదాసు వంశీ లు సన్మానించారు. నూతనంగా భద్రకాళి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా నియమితులైన మోత్కురి మయూరి రామును టిపిసిసి సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ మాజీ జనరల్ సెక్రటరీ విష్ణుదాసు వంశీధర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ శర్మ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఉదయమర్రి కృష్ణ మూర్తి, జిల్లా మహిళ కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, 52 డివిజన్ అధ్యక్షుడు తడుక సుమన్, టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ మహిళ అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, దేవులపల్లి హరిహారన్, పలువురు నాయకులు పాల్గొన్నారు

# అతిసార వ్యాధి నిరోధక అవగాహన సదస్సు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ, హుజురాబాద్ డిప్యూటి ఉప వైద్యాధికారి డాక్టర్ చందు ఆదేశానుసారం మంగళవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణ పరిధిలోని జమ్మికుంట - 1 కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలలోని అంగన్‌వాడీ కేంద్రములలో పాఠశాలలో పిల్లలకి, విద్యార్థులకు అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మండల విద్యాధికారిణి హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్ లు మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభమైనందున కలుషిత త్రాగు నీరు, అపరిశుభ్రత వాతావరణం వల్ల డయేరియా, ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో పట్టణ పరిధిలో ఆశ కార్యకర్తలు, సిస్టర్స్ ఇంటింటి సర్వే చేస్తూ 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తిస్తూ, వారికి ఓఆర్ఎస్ పాకెట్స్, జింకు మాత్రలను ముందస్తు చర్యలో భాగంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాం వచ్చేనెల 31 వ తేది వరకు జరుగుతుందనీ డయేరియా వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. చేతుల పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత రకాల గురించి పిల్లలకి, విద్యార్థులకు డెమోనిస్ట్రేషన్ చేసి చూపించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి చెప్పుతూ, ప్రతి ఒక్కరూ ఈ కాలనుగుణ వ్యాధుల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి హేమలత, డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, రత్నకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శిరీష, ఏఎన్ఎంలు రాధ, వాణిశ్రీ, అంగన్‌వాడీ టీచర్స్ మల్లికా, కవిత, రమ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జరినా అంజ్, జ్యోతి, మనూజ, ఆశ కార్యకర్తలు సునీత, సుజాత, జయ లక్ష్మి, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న అదనపు ఎస్పి భీమ్‌రావుకు ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బదిలీ లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కి బదిలీ పై వెళుతున్న అదనపు ఎస్పి భీమ్ రావు ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా తో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ... జిల్లాలో అదనపు ఎస్పీగా పనిచేసిన భీమ్ రావు సేవలు అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారనే దానికి భీమ్‌రావు ఒక నిదర్శనమని అన్నారు. జిల్లాలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ మరియు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ మరియు ఇతర గ్రూప్ 1,2,3,4, ఇతర పోటీ పరీక్షల్లో నిర్వహణలో పోలీస్ శాఖ తరపున చేయవలసిన భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా విజయవంతంగా నిర్వహించడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అదనపు ఎస్పి భీమ్ రావు మాట్లాడుతూ... జిల్లా లో సుమారు 22 నెలల పాటు



నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిది అని అన్నారు. సమర్థవంతంగా పనిచేసి మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్, శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట

◆చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష ్యం అని చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం రోజున మండలంలోని అప్పారావుపేట, నాచుపల్లి గ్రామాలకు చెందిన పొన్నం హనుమంతు, బొడ్డెల్లి కనకయ్య లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే రైతు బీమా పథకం ప్రమాద భీమా సహాయం ఐదు లక్షల రూపాయలు విలువగల ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ ్మ, షాదీ ముబారక్ లకు సంబంధించిన 22,02,552/- రూపాయల విలువ గల 22 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని స్వరూప, ఇన్చార్జి తహసిల్దార్ కిరణ్, ఆర్ఐ కరుణాకర్, మల్యాల సీఐ నీలం రవి, మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కొడిమ్యాల మేన్నేని రాజనర్సింగరావు, మాజీ కేడిసిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చిర్ర ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, నాయకులు తాళ్లపల్లి అంజయ్య, చంద్రమోహన్ రెడ్డి, రాఘవరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణకు మార్గదర్శకులు విద్యార్థులే

- మల్యాల సిఐ నీలం రవి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



సమాజంలో మత్తు పదార్థాలు ఆంటీ డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్యాల సిఐ నీలం రవి హాజరయ్యారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఆంటీ డ్రగ్స్ అవగాహన పోస్టర్ను సీఐ నీలం రవి, స్థానిక ఎస్సై సందీప్, విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. సిఐ నీలం రవి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు ముందుండాలని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు, యువత మారితే సమాజం మారుతుందని డ్రగ్స్ భారీ నుండి మానవాళిని రక్షించే మార్గదర్శకులు విద్యార్థులేనని అన్నారు. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలపాలని పేర్కొన్నారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువు, క్రీడల పైన ఉపయోగించి ప్రయోజకులు కావాలని.. మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి, కళాశాల ఆంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు నర్సయ్య, భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బహిరంగ మల విసర్జన చేయరాదు

మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో ప్రజలు బహిరంగ మల విసర్జన చేయరాదని, ప్రజా మరుగుదొడ్లు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. ఒక మార్పు అభివృద్ధికి మలుపు100 రోజుల ప్రణాళికలో భాగంగామంగళవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలో గల ప్రజా మరుగుదొడ్లను పారిశుద్ధ్య సిబ్బందిచే శుభ్రం చేయించారు. ఈసంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలోని జన సంచా రం గల ప్రదేశాల్లో ప్రజా మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందని, మరుగుదొడ్లను శుభ్రం చేయించడం జరుగుతుందని ప్రజలు ప్రజా మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధమని, ప్రజా మరుగుదొడ్లు నిర్వహించేవారు ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని ఆదేశించినారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్, నరేష్ , అశోక్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్‌పై హైదరాబాద్ సివిల్ సప్లై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ లో ని హనుమాన్ సాయి రైస్ మిల్‌పై హైదరాబాద్ సివిల్ సప్లై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం రోజున దాడులు నిర్వహించారు. అక్రమంగా పిడిఎస్ రైసును కొనుగోలు చేసి నిలువ ఉంచి రీసైక్లింగ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు హైదరాబాద్ సివిల్ సప్లై విజిలెన్స్ టీం సభ్యులు ఎస్పీ శశిధర్ రాజ్ ఓ ఎస్ డి ప్రభాకర్ సీఐ వసంత్ కుమార్ సిబ్బందితో రైస్ మిల్ పై దాడి చేయగా నిలువ ఉంచిన పిడిఎస్ రైస్ పట్టుకోవడం జరిగింది సివిల్ సప్లై ఓ ఎస్ డి తో అధికారులతో రైస్ మిల్ ఓనర్ వాగ్వాదానికి దిగినట్టు సమాచారం

# జగిత్యాల వార్త



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

◆ టౌన్ సీఐ కరుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని జగిత్యాల టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ అన్నారు ఈనెల 20 నుండి 26 వరకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి సిగరెట్లు ఆల్కహాల్ పదార్థాలకు ఎంతమంది ప్రోత్సహించిన అలవాటు కాకూడదని వారన్నారు గంజాయి నిలువలను గుర్తించినచో 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి అని అన్నారు మత్తు పదార్థాలకు తల్లిదండ్రులు అలవాటు పడితే వారిని విద్యార్థులు మాన్పించాలని వారన్నారు మత్తు పదార్థాల ద్వారా ముందు మెదడు నరాల వ్యవస్థ దెబ్బతింటుందని దానిద్వారా మన ఆరోగ్యం పాడవుతుందని వారన్నారు విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రతి సందర్భాన్ని తల్లిదండ్రులతో పంచుకోవాలని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య మరియు మౌలిక సదుపాయాలు ఉన్నాయని వారన్నారు ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు శ్రీనివాస్ సురేందర్ సంజీవయ్య మల్లికార్జున్ విద్యా దేవి అరుణ రజిని సావిత్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇజ్రాయిల్ నుంచి మృతదేహం తెప్పించాలని రాజేశం గౌడ్ విజ్ఞప్తి

-స్పందించిన ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల ఇజ్రాయిల్ దేశంలో మృతి చెందిన జగిత్యాల పట్టణం మార్కెట్ ప్రాంతానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పించాలని మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లోని ప్రవాసీ ప్రజావాణి లో సీనియర్ ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్ కు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంట తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఉన్నారు. వెంటనే స్పందించిన దివ్యా దేవరాజన్ రాష్ట్ర ప్రభుత్వ జీఏడీ ఎన్నారై విభాగం ఐఏఎస్ అధికారి సిహెచ్ శివ లింగయ్య తో మాట్లాడారు. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ లోని ఇండియన్ ఎంబసీతో, ఢిల్లీ లోని విదేశాంగ శాఖతో సమన్వయము చేసి త్వరగా మృతదేహాన్ని తెప్పించాలని సూచించారు.

# రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే చర్యలు

**◆మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలో వీధి వ్యాపారులు రోడ్డును ఆక్రమించి,ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.మున్సిపల్ పరిదిలో వ్యాపారుల యాడ్స్ బోర్డ్స్ ,అరటిపండ్ల బండ్లు,కూరగాయల వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు చేస్తున్నందున మంగళవారం కూరగాయల వ్యాపారం చేసుకునే వాళ్లను, అరటిపండ్ల బండ్లను,షాపుల ముందర బయటపెట్టినటువంటి సామాన్లను మున్సిపల్ సిబ్బంది తీసివేసి లోపలికి జరపి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..వ్యాపారులు ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని, కూరగాయల వ్యాపారులు, అరటిపండ్ల బండ్లు,షాపుల ముందర షాపు యజమానులు రోడ్లపై సామాను పెట్టి ప్రజల రాకపోకులకు ఇబ్బంది చేస్తున్నందున కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.షాప్ యజమానులు మున్సిపల్ కు సంబంధించిన ఫుట్ పాథ్ లపై కొందరు షాప్ యజమానులు చిన్న వ్యాపారులకు షాపు ముందర స్థలం వాడుకొనుటకు కిరాయి వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని,ఆ చిన్న వ్యాపారులు



రోడ్డుపైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు చేస్తున్నందున వాటిని గుర్తించి షాపులను తొలగించడం జరుగుతుందని తెలిపారు.అలాగే రోడ్లపై వ్యాపారం చేసుకునే అరటిపళ్ళ బండ్లు, జ్యూస్ బండ్లు పానీ పూరి బండ్లు ,కూరగాయల వ్యాపారం చేసుకునే వ్యాపారులు రోడ్లపై పెట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బంది చేసినచో కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్ ,పున్నంనాయక్,అశోక్, నరేష్, చంద్రశేఖర్, ప్రశాంత్, మహిపాల్,హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు,కానిస్టేబుల్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్థుల విజయానికి కృషి

**◗యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భీరం రాజేష్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యూత్ కాంగ్రేస్ సభ్యులు కృషి చేయాలని జిల్లా యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు బీరం రాజేష్ పేర్కొన్నారు.పట్టణంలో స్థానిక సంస్థలు ఎన్నికలపై నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ కోరుట్ల నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్ పాల్గొని మాట్లాడుతూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ముందుండి,కాంగ్రేస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే దిశగా అడుగులు వేయాలని తెలిపారు.యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి కీలకమని,పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.అలాగే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పోటీ చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సంప్రదింపులు జరిపి,యువజన కాంగ్రెస్ నాయకులను సర్పంచులుగా ,ఎంపీటీసీలుగా, కౌన్సిలర్లుగా గెలిపించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ మాట్లాడుతూ.. కోరుట్ల నియోజకవర్గం లో యూత్ కాంగ్రెస్ కి సముచిత స్థానం కల్పించాలని, జగిత్యాల జిల్లాలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా మెట్పల్లి పట్టణంలో సమీక్ష సమావేశం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అందరూ సమిష్టిగా ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు, కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అమ్ముల రాహుల్,జిల్లా ప్రధాన కార్యదర్శి కటకం చంద్రశేఖర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొడిమియాల దీపక్ ,నియోజవర్గ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్ ,మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్ ,మెట్పల్లి మండల అధ్యక్షుడు పుల్లూరివెంకటేష్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, మల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు బల్సాని ప్రణయ్, మండల ప్రధాన కార్యదర్శి ఆల్ గొట్ సాయికుమార్, సాయికుమార్, అబ్బ రాహుల్ ,కుంటాల వికాస్, మిట్టపల్లి భూమేష్,అఖిల్, సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు తొమ్మిది వేల కోట్లు తొమ్మిది రోజుల్లోనే చెల్లించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో నేటికీ 9 వేల కోట్ల రూపాయలను జమకావడంతో రైతుల కళ్ళలో ఆనందం చూస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ రైతులకు రైతు భరోసా నిధులు 9 వేల కోట్లు తొమ్మిది రోజుల్లో చెల్లించడం భారతదేశంలోని ఏ ప్రభుత్వం కూడా చేయని ఘనత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని లింగారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో రైతులు పంటలు వేయడానికి ఇతరుల సహాయం కోసం చూడకుండా ఎరువుల ధరలు పెరిగి ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం జమ చేసిన ఎకరానికి 6 వేలు అన్నదాతలకు ఉపయోగ పడుతుందన్నారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు వెంటనే తమ మండల కేంద్రంలోని ఏఈఓల దగ్గర పేర్లను నమోదు చేసుకోవాలని రైతు భరోసనిధులు పొందాలని లింగారెడ్డి సూచించారు.

## మెటుపల్లిలో అక్రమ నిర్మాణం కూల్చివేత

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాన్ని ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్,తహసీల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ మోహన్ ల ఆదేశాల మేరకు మంగళవారం తొలగించడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు.ఇందులో భాగంగా పట్టణంలోని 4వ వార్డ్ లో రోడ్డును ఆక్ర మించి ర్యాంప్ నిర్మాణం చేపట్టారని,పట్టణానికి చెందిన వేణుగోపాల్ హైకోర్టును ఆశ్రయించగా..అందుకు గాను నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవలసిందిగా హైకోర్ట్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని,అట్టి ఉత్తర్వుల మేరకు రోడ్ పై నిర్మించిన నిర్మాణంపై తగు చర్యలు తీసుకొని తొలగించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ టిపిఎస్ అశోక్,టీపీబీవో లు రాజేష్,యమున,ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యులు రెవెన్యూ శాఖ,అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ,ఆర్‌బి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పరిశీలన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో శిథిలావస్థలో ఉన్న అతి పురాతన ప్రభుత్వ పాటశాలతో ప్రమాదం పొంచి ఉందని..పాఠశాల తరలింపుపై జిల్లా విద్యాశాఖ అధికారి రామునాయక్,మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్‌లు మంగళవారం పాఠశాలను పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామునాయక్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు శిథిలావస్థలో ఉన్న పాటశాల ను పరిశీలించడం జరిగిందని,ఇంజినీరింగ్ అధికారులతో అనుమతులు పొందిన తర్వాత కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం పాఠశాలలో ఉన్న విద్యార్థులకు తరగతులు ఎక్కడ జరపాలో నిర్ణయించడం జరుగుతుందని,దీంతో పాటు పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కలశాల భవనాన్ని సైతం పరిశీలించినట్లు తెలిపారు.వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి మేకల చంద్రశేఖర్,ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రైతుల సంబరాలు

**◆ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాత వార్త:



ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు వారి ఖాతాలలో డబ్బులు జమ చేయడం పట్ల, పట్టణంలో కాంగ్రెస్ పార్టీరైతు నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆర్టీసి డిపో ముందు గల, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జువ్వడి నర్సింగ్ రావు , కొమిరెడ్డి కరం చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుని, పటాకులు పేల్చారు. తర్వాత, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేంధర్ రెడ్డిలు మాట్లాడారు. మెట్‌పల్లి పట్టణం, మండలంలో మొత్తం 18వేల 72 మంది రైతులకు గానూ, 17కోట్ల 60లక్షల 97వేల 828 రూపాయలు రైతుల ఖాతాల్లో, రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినట్లు వారు తెలిపారు. అంతేగాక, రుణ మాఫీ, సన్నవడ్లకు బోనస్ చెల్లించడంతో, రైతులు సంతోషంగా ఉన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు కొమ్ముల సంతోష్ రెడ్డి, మెట్పల్లి సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు జెట్టి లక్ష్మణ్,సేవ దళ్ అధ్యక్షులు నాయిని సురేష, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విజయ్,బొల్కం శివ,రైతు నాయకులు తుమ్మల లింగారెడ్డి,భూమారెడ్డి, రాజారెడ్డి, మహేందర్ జాకీర్, రాజగోపాల్,శంకర్ రమేష్ ,సూరి తదితరులు పాల్గొన్నారు

## తంగళ్ళపల్లి లో రైతు భరోసా సంబరాలు

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ శ్రేణులు రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు.ప్రజా పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు.రైతు భరోసాతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా వర్షాలతో తడిసిన ధాన్యంతో సంబంధం లేకుండా ప్రతి గింజను కూడా కొనే లక్ష్యంతోని రైతులకు అండగా ఉంటూ ప్రభుత్వం ఆదుకుంటుంది అని తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే,



సోనియాగాంధీ గాంధీ,రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్ గౌడ్,శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలు రైతులు లేని రైతుభరోసా సంబరాలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా నిర్వహించిన రైతు భరోసా సంబరాలకు రాని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వ్యవసాయ మార్కెట్ కమిటీకి డైరెక్టర్లుగా ఉండి ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న వ్యవసాయ సంబరాలకు మండలంలోని ప్రతి గ్రామం నుండి రైతులను సమావేశానికి తేవాల్సిన డైరెక్టర్లే ముఖ్యమంత్రి నిర్వహించే వీడియో కాన్ఫిరెన్స్ కార్యక్రమానికి హాజరు కాకా పోవడం పై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి ఇట్టి కార్యక్రమానికి హాజరైన మండల వ్యవసాయ అధికారిని జయ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్,డైరెక్టర్ భూక్యా మదన్ లాల్ నాయక్,వర్ణపల్లి దేవయ్య,పని నర్సింగం,జోగుల మంజుల



కాంతయ్య,మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు,గర్జనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాకేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లెంకల రాజు,బానోత్ రాజు నాయక్,మండేపల్లి రవి,మడుగుల చంద్రశేఖర్,గంగాధరి సంజీవ్,గుగులోతు లింగమూర్తి, తనుగుల ముత్తయ్య,మాట్ల రాజు,గొల్లపల్లి శంకర్,పాశం నర్సయ్య, మహిపాల్ రెడ్డి,ఏ ఇ ఓ గర్జనపల్లి క్లస్టర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు

## బిజెపితోనే వికసిత్ భారత్ సాధ్యం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

బిజెపి సంకల్పంతో సాకారంలో భాగంగా పొత్తూరు, కందికట్క్యూర్,వల్లంపట్ల, రహీంఖాన్ పేట,ఇల్లంతకుంట, ముస్కాన్ పేట,గాలిపెల్లి శక్తి కేంద్రాలలో నాయకులు మంగళవారం రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి అడెల్ల రాజు పాల్గొని మాట్లాడారు.కాంగ్రె పార్టీ అధికారం కోసం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం అయిందని,అలాంటి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రజలకు తెలియ జేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్ , అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి,జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తవ్వ, మండల



నాయకులు గుంటి మహేష్, చిమ్మనగొట్టు శ్రీనివాస్, కర్ల లక్ష్మణ్, జట్టి హరికృష్ణ,బూతు అధ్యక్షులు చక్రాల కార్తీక్, చక్రాల రమేష్,చదువాల శ్రీధర్,తుమ్మనపల్లి కమలాకర్ రావు, తాళ్లపల్లి కిషన్, పిల్లి గోపాల్, గుంటి వేణు,దూది సుదీర్,బత్తిని ప్రశాంత్, క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్, భూమల్ల తిరుపతి, భూమల్ల ప్రశాంత్, గజ్జల రమేష్, చెక్కిల ప్రభాకర్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్తజిల్లాలో

మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా సముదాయంలో ఎస్పీ మహేష్ బి గీతే , సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్!! సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. .మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని!! వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని!! కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. జాగ్రత్త మాదక ద్రవ్యాలు మీ జీవితాన్ని నాశనం చేస్తాయి డ్రగ్స్ కు నో చెప్పండి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. ఈ సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాకుతో గేదె మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

విద్యుత్ షా కుతో గేదె మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. మండలములోని వెల్జిపూర్ గ్రామానికి చుక్క కనుకయ్యకు చెందిన గేదె ను మేత కోసం పొలాల వద్దకు తీసుకొని వెళ్ళాడు. అయితే అప్పటికే స్థంభం నుండి వైరు భూమి మీద తెగి పడి ఉంది.సాయంత్రం కురిసిన వర్షానికి తెగి పడిన వైరుకు విద్యుత్ సరఫరా కావడముతో అక్కడే పచ్చిక మేస్తున్న గేదె షాకుకు గురై అక్కడికక్కడే మరణించినట్లు రైతు భోరున విలపిస్తూ పేర్కొన్నాడు. దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే గేదె మృతి చెందడముతో రోజు ఉపాధి కోల్పోయానని రోదిస్తూ పేర్కొన్నారు.నష్ట పరిహారం చెల్లించాలని విద్యుత్ అధికారులను కనుకయ్య వేడుకుంటున్నాడు

## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించిన ప్రసంగాన్ని మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల రైతులు వీక్షించారు. మండల కేంద్రముతో పాటు ఆయా క్లస్టర్ పరిధిలో ఉన్న రైతు వేదికల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సందేశాన్ని విన్నారు. ప్రభుత్వం రైతు భరోసా కింద ఒకే సారి 9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం ఆనందంగా ఉందని పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## మొక్కలు పంపిణీ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జన్మదినం వరకు జరగబోయే కార్యక్రమాలలో బాగంగా మంగళవారం బీజేపీ మహిళా మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ అధ్వర్యం లో సిరిసిల్ల పట్టణ కేంద్రంలో చేనేత విగ్రహం వద్ద అమ్మ పేరు తో మొక్కలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష ,జిల్లా ఉపాధ్యక్షురాలు ఆసాని లావణ్య ,పండుగ మాధవి సిరిసిల్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు వైశాలి కొనరావుపేట్ మండల మహిళా అధ్యక్షురాలు తీగల జయశ్రీ బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ కొంపల్లి రాజేందర్ సిరిసిల్ల వంశీ అభి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో రైతు భరోసా సంబరాలు.

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములో కాంగ్రెస్ నాయకులు మంగళవారం రైతు భరోసా సంబరాలు నిర్వహించారు.అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ చిత్ర పటాలకు నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లో 9వేల కోట్లు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేయడం హర్షించ తగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పాశం రాజేందర్ రెడ్డి,జిల్లా నాయకులు చందు, ఒగ్గు రమేష్,ఎలుక రామస్వామి,మామిడి నరేష్ , మామిడి రాజు,మహిళా నాయకులు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ జిమ్మిక్కులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం కాంగ్రెస్ తంటాలు పడుతుందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ప్రతి పథకం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికే అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట ముగ్గులు,రైతుల పేరిట సంబరాలు జరుపుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కమిటీ వేసి కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశారని విమర్శించారు. ఈ నెల 26 న మానకొండూర్ మండల కేంద్రంలో జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జ్ చైర్మన్ గొడుగు తిరుపతి సన్మానించినారు.మండల కేంద్రంలో వంతడుపుల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ మెడికల్ షాప్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,రైతు బందు అధ్యక్షుడు చెరుకు రాజిరెడ్డి, కేతిరెడ్డి నర్సింహా రెడ్డి,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# 1.14 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- కాంగ్రెస్ పార్టీ రైతన్నల పార్టీ
- 9 రోజుల్లో 9000 వేల కోట్ల రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు





జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి,వడ్కాపూర్ గ్రామాల్లో మంగళవారం రోజున రూ.1.14 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి తదుపరి ఆయా గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో వ్యవసాయ అధికారులతో కలిసి వడ్కాపూర్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే విజయరమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. గత తొమ్మిది రోజుల నుండి రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని,రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్నరకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అర్హులైన ప్రతీఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకురూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు.ఈ జూలపల్లి వ్యవసాయ మార్కెట్‌చైర్మన్ గండు సంజీవ్, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,తహసిల్దార్ స్వర్ణలత,లోక జలపతిరెడ్డి, కొమ్ము పోచాలు,బొజ్జ శ్రీనివాస్, దారబోయిన నర్సింగ్ యాదవ్, మాజీసర్పంచులు,ఎంపీటీసీలు,ఉపసర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్

రైతు భరోసా నిధుల మంజూరు పట్ల సంబరాలు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీంద్రచారి

మానకొండూర్,ప్రభాతవార్త:



రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు మంజూరు పట్ల మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలు పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రేవంత్ రెడ్డి సర్కార్ రైతు భరోసానిధులను మంజూరు చేసి వారి ఖాతాలలో వేయడం జరిగిందని తెలిపారు. దీంతో రాష్ట్రంలోని రైతన్నలు విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మండల మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ప్రేమ్ కుమార్, డి. శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, గుడాల మహేందర్, కనకం కుమార్, ఇర్ఫాన్, కనకం అశోక్, వరహాల చారి, సునీల్, వెంకటేష్ మండల నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత

డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ, మేడిపల్లి సెంటర్‌లలో సామాజిక, ప్రజా మరుగుదొడ్ల పరిశీలించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రం చేయడంతోపాటు శ్రీ జ్యోతి, శ్రీ సరస్వతి, వెన్నెల మహిళా సమాఖ్యలు, రామగుండం పట్టణ సమాఖ్య సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్స్‌లోని మహిళా భవన్‌లో నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి అందించడం, ప్లాస్టిక్ నిషేధం, కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దోమల నిర్మూలనకు చేపట్టవలసిన చర్యలు తదితర అంశాలను వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మెప్మా టిఎంసి మోనిక, సిఒ శ్వేత, ఆర్‌పిలు, ఒబిలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలు బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

బోనాల ఉత్సవాలు బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన నిర్వహిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఎంబీసీ కార్పొరేషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూన్ 29వరకు జరిగే బోనాల ఉత్సవాలలో బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన విక్రయాలు చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఆసక్తిగల వారు హైదరాబాద్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం పక్కన స్టాల్ సందర్శించాలని, ఇందులో మట్టి పాత్రలు, నీరా స్టాల్, వెదురు వస్తువులు, హ్యాండ్ లూమ్స్ (పోచంపల్లి ఇక్కత్ గద్వాల్, నారాయణ పేట్), పూసలు , తదితర సామాగ్రి అందుబాటులో పెట్టడం జరుగుతుందని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఈ నెల 30న సర్వీసింగ్ సెంటర్‌కు వేలం పాట

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐలో వాటర్ సర్వీసింగ్ సెంటర్‌కు ఈ నెల 30న వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, పెద్దపల్లి నందు గల సర్వీసింగ్ సెంటర్‌ను అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు వేలం జరిగిందని, వేలంపాటలో పాల్గొన్న వ్యక్తి సర్వీసింగ్ సెంటర్‌ను నడపలేకపోయాడని, దీంతో కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 30న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లిలో మరల వేలం జరుపబడుతుందని, వేలంలో ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 23 నుంచి 27 వరకు ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి కార్యాలయం పని వేళలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు పొందాలని, ఇట్టి దరఖాస్తుతోపాటు రూ.15000వేల ధరావతు మొత్తం (ఈఎండి) డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి పేరుపై చెల్లుబాటు యగు విధంగా ఈ నెల 27లోపు సాయంత్రం 5.00 గంటల లోపు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణసంస్థ పెద్దపల్లి కార్యాలయంలో దాఖలు పర్చగలరని తెలిపారు. ఇతర సమాచారం కొరకు మొబైల్ నెంబర్ 9703113881, 9989616132లకు సంప్రదించాలని కోరారు.

# గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చ

సీఎం రేవంత్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరి, కృష్ణ నది జలాల వినియోగంపై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి రాఘవపూర్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరయ్యారు. సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావులతో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా హరితహారం చెట్లు హరింపు

చిగురుమామిడి,ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ శివారులో పీచుపల్లి గ్రామానికి వెళ్ళు రహదారిపై గత కొన్ని ఏళ్ల కిందట నాటిన హరితహార కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలు కాస్త చెట్లుగా మారిన తర్వాత గత రెండు రోజుల కిందట అట్టి చెట్లను యథేచ్ఛగా నరికి వేసిన దృశ్యం మంగళవారం రోజున ప్రభాత వార్త కెమెరాకు చిక్కడం తో క్లిక్ అనిపించడం జరిగింది. ప్రభుత్వం ఓ వైపు లక్షలాది రూపాయలు వెచ్చించి నర్సరీల ద్వారా మొక్కలను పెంచి ఉచితంగా పంపిణీ చేసి వాటి పోషణ విషయం లో కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మొక్కలను కాపాడితే కొంతమంది కావాలనే రోడ్డుకు ఇరువైపుల ఉన్న మొక్కలను, చెట్లను నరికి వేస్తున్నారు. అనుమతి లేకుండా అకారణంగా, అక్రమంగా చెట్లు తొలగించిన అంశం పై పూర్తి విచారణ జరపాలని, చెట్లను నరికి వేసిన సదరు వ్యక్తులను చట్ట ప్రకారం శిక్షించాలని చిన్న ముల్కనూర్, పీచుపల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇలా ఎవరికీ ఇష్టం వచ్చినట్లు వారు రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించుకుంటూ పోతే హరితహారం కాస్త హరించుకు పోతుందని వృక్ష అభిమానులు, ప్రకృతి ప్రేమికులు అంటున్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలో పలు వార్డుల్లో టియుఎఫ్ఐడిసి నిధులు ప్యాకేజీ 2 ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. స్థానిక పెద్దమ్మ నగర్ ఎస్ఆర్ఎస్పిడి 83 కెనాల్ వద్ద నుండి షమీం కిరాణం వరకు, అదేవిధంగా భూంనగర్లోని 6 వార్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ దుర్గ మెస్ నుంచి కట్ట నరేంద్ర చారి నివాసం వరకు చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్లు వాణి, రాముడు, సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చింది

- అర్హులైన వారందరికీ ఇండ్లు ఇవ్వాలని
- 26న బిఆర్ఎస్ మహాధర్నా
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**మానకొండూర్,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీఎమ్మెల్యే రసమయి బాల కిషన్ మాట్లాడుతూ..మానకొండూరు నియోజక వర్గం లో అర్హులైన వారందరికీ ఇండ్లు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా ను ఈనెల 26న మానకొండూర్ మండల కేంద్రంలో చేపట్టనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 18నెలలు గడిచిన ఇప్పటికి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. నియోజకవర్గం లో సుమారు 48 వేల మంది ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారు ఉన్నారని అందరికీ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎటువంటి విచారణ లేకుండా అర్హుల జాబితా అడ్డదారిగా ఎంపిక జరుగుతుందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు సామాన్య ప్రజలు కొనుక్కుంటున్నారని, కమిషన్ లు ఇస్తేనే జాబితాలో పేర్లు వస్తున్నాయని విమర్శించారు.మానకొండూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి రాష్ట్రంలో ఎక్కడ జరగడం లేదన్నారు. ఊటూరు లో ఉన్న ఇసుక క్వారీ మీద రోజు రాత్రి ని పాడో తో రివ్యులు చేస్తున్నావ్ మీరు కదా అన్నారు. కాంగ్రెస్‌పార్టీ రెండు పనుల్లు ఎగొట్టి ఇప్పుడు రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం కుంగింది అని తప్పుడు ఆరోపణలు చేసి కాళేశ్వరం జలలను రైతులకు దక్కకుండా చేస్తున్నారని దీంతో రైతులకు చాలా నష్టపోతున్నారని తెలిపారు. ఈనెల 26న చేపట్టే మహాధర్నాలో బిఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, సిద్ధం వేణు, రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి, మండల నాయకులు పిట్టల మధు,శాతరాజు యాదగిరి, ఎరకల శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని శ్రీధర్‌రెడ్డి, పిండి సందీప్,అనిల్,బిఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## మాదక పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్**

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ లోగల మోడల్ స్కూల్ లో మాదకద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరుతూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినట్లు ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య దశలో చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం చిన్నా భిన్నం అవుతుందని, సాధించాల్సిన లక్ష్యం సాధించలేకపోతారని హెచ్చరించారు. అనంతరం సమాజంపై మదకద్రవ్యాల దుష్ప్రభావం వాటి నివారణకు చర్యలు అను అంశంపై విద్యార్థుల కు ప్రత్యేక వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందబోయిన శ్రీనివాస్, ట్రైనీ ఎస్సై, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యారంగానికి పెద్దపీట

**అల్ఫోర్స్ చైర్మెన్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ విద్యావ్యవస్థను పటిష్ట పరుస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చాలా అభినందనీయమని, ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శనీయమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" విద్యాసంస్థల అధినేత, వినిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. మంత్రివర్గంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ నియోజక వర్గ అభివృద్ధికి నాందిగా ఎన్నో విశిష్టమైన సేవలను అందిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న రాష్ట్ర రవాణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ లో ప్రతిపాదిత ఇంజనీరింగ్ కళాశాలలో కోర్సులు కేటాయింపుకై అహర్నిశలు కృషిచేసి కోర్సుల అమలు పరచడానికి ప్రణాళికలు రూపొందించడం హర్షించదగ్గ విషయమన్నారు. కరీంనగర్ లో ఉన్న ప్రతిష్టాత్మక శాతవాహన యూనివర్సిటీకి సైతం లా కోర్సులను ప్రవేశపెట్టడానికి వారు చేసిన కృషి,ముఖ్యమంత్రి గారి ప్రత్యేక చొరవను అభినందించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, విద్యాసంస్థల పటిష్ట పరచడానికి నిధులు కేటాయించడం జరుగుతుందని వారు తెలిపిన విషయం విదితమే.ఇచ్చిన మాటప్రకారం నేడు సాకారం చేయడం చాలా అభినందనీయమని ఆ ప్రకటనలో తెలిపారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**మానకొండూర్,ప్రభాతవార్త:**



మానకొండూర్ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామలలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవ సందర్భంగా మంగళవారం మండల బిజెపి నాయకులు మొక్కలు నాటారు. మండల ఇంచార్జ్ పోలు సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శ్రీ బల ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆలయాన్ని శుద్ధిచేపట్టారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్గొండ రమేష్ పటేల్, నందగిరి బలరాం, ఆరెపల్లి సునంద్, వైద వైదిక్, రమేష్,పిట్టల సంజీవ్, రాజు, కనకయ్య, పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సిఐ.సంజీవ్

**మానకొండూర్, ప్రభాతవార్త:**



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, కో కైన్ లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మానకొండూర్ సిఐ సంజీవ్ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సంజీవ్ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విషయాలు సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదువులో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేందుకు కృషి చేయాలని, చదివే ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం చెడిపోతుందని,వివక్షణ జ్ఞానం కోల్పోవడం జరుగుతుందని దీంతో నేర ప్రవృత్తి పెరుగుతుంది కాబట్టి మత్తు పదార్థాల వైపుకు వెళ్లకుండా చదువుపై దృష్టి ఉంచాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి మార్గాన్ని సూచించాలని తెలిపారు. ముందుగా గురుకుల పాఠశాలకు విచ్చిన సిఐ సంజీవ్ కు పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆది కొమురయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రేణిగుంట బాబు, ఉపాధ్యాయులు ప్రవీణ్, వీరయ్య, బాబు,అంజయ్య, శివ విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రం లోని తెలంగాణా మోడల్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం పోలీసులు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కదిరే శ్రీకాంత్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. చాలా మంది విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ కు అలవాటు కావద్దని కోరారు. డ్రగ్స్ పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సేవా గుణం ఉండాలి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**




విద్యతో పాటు వినయం, చదువులతో పాటు సంస్కారం అలవడడం, ఉత్తమ వ్యక్తిత్వంలో ప్రధాన అంగం సేవా గుణమే అని ప్రముఖ రచయిత, విశ్రాంత ప్రిన్సిపల్ లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ పిజీ కళాశాల సమావేశ మందిరంలో లియో క్లబ్ ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆల్ఫోర్స్ మహిళా కళాశాల లియో క్లబ్ చేసిన సమాజహిత సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందని ఆనందం వ్యక్తంచేశారు. ఆల్ఫోర్స్ మహిళా కళాశాల అధిపతి వి. రవిందర్ రెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ మహిళా కాలేజీ లియో క్లబ్ సభ్యులు అనాధాశ్రమాలకు వంట పాత్రల వితరణ,రక్తదాన శిబిరాలు,పేదలకు బ్లాంకెట్స్ పండ్లుఆహార పంపిణీ, వన మహోత్సవం, దేశభక్తి పెంపొందించే సేవలు, నోట్ బుక్స్ పంపిణీ, విద్యాలయాల్లో యువతులకు ఆత్మ రక్షణ లేదా సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పుతూ పౌర సమాజ మన్ననలతో పాటు రాష్ట్ర స్థాయి పురస్కారాలకు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి లియో క్లబ్ నూతన కార్యవర్గం మరింత ఉత్తమ సేవలను అందించాలని అన్నారు. ఉత్తమ లియో క్లబ్ అవార్డుతో పాటు కళాశాలకు చెందిన లియో క్లబ్ అధ్యక్షురాలుగా లియో కనక్ ముందాడ, కార్యదర్శి ఏ సాత్విక, కోశాధికారి కె వైషిత, డైరెక్టర్స్ లియో నవ్య గాలిపెల్లి, ఉత్తమ డాన్సర్స్ కె అమూల్య, మనస్విని, నవ్యశ్రీలు రాష్ట్ర స్థాయిలో అవార్డులు, ప్రశంసలు పొందారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసహాయం

**మానకొండూర్,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో ఇటీవల నూనె కొమరమ్మ అనే మహిళ గుండెపోటుతో మృతి చెందింది. మంగళవారం గంగిపల్లి గ్రామ శ్రీ రేణుక ఎల్లమ్మ వినాయక కమిటీ సభ్యులు రూ. 11700 రూపాయలను ఆర్థిక సహాయంగా మృతురాలి కొమరమ్మ భర్త కొమురయ్యకు అందజేశారు.అనంతరం కమిటీ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన వినాయక కమిటీ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వినాయక కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై నిరంతరం ఉద్యమించాలి


### సిపిఎం జిల్లా కార్యదర్శి.. మిల్కూరి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం జమ్మికుంట మండల కమిటి కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా వాసుదేవారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణ కేంద్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని, వాటిని పూర్తిగా అధ్యయనం చేసి ఎక్కడిక్కడ నిర్థిష్ట కార్యచరణతో ఆందోళన, పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు నిరంతర పోరాటాలు చేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కారించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించి, ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నారు. అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అదికారుల చొరవ తీసుకోవాలని వాసుదేవారెడ్డి డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు రేషన్ కార్డు అనుసందానం చేస్తున్నారు. రేషన్ కార్డు లేనటువంటి అర్హులకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రజా అనుకూల నిర్ణయాలను స్వాగతిస్తూనే ప్రజా వ్యతిరేక విదానాలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు



ఉదృతం చేస్తామన్నారు. పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, మహిళలకు 2500 రూపాయలు వెంటనే ప్రకటించి, అమలు చేయాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రెండోవ దఫా దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని వాసుదేవారెడ్డి డిమాండ్ చేసారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్పోరేట్లకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక, ఆర్థిక భద్రతకు విఘాతం కలిగిస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించాలని వాసుదేవారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం అశోక్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, చల్ల కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



## శాసనమండలి సభ్యురాలు విజయశాంతికి శుభాకాంక్షలు తెలిపిన.. పద్మశాలి సంఘం నాయకులు శ్రీకాంత్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యురాలు విజయశాంతి జన్మదినం సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకలు సిలివేరి శ్రీకాంత్ మంగళవారం విజయశాంతిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని, తల్లి తెలంగాణ పార్టీని స్థాపించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకురాలు విజయశాంతి ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంలో తెలంగాణ కష్టాలను తెలిసిన నాయకురాలు విజయశాంతి ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలను తెలిసిన నాయకురాలు ప్రజల కష్టాలను తీర్చే ఆపన్న హస్తం విజయశాంతి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమోహన్, కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తాం

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవించి, వారికి సంక్షేమానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యాక్షులు ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆధేశాల మేరకు జమ్మికుంట మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులుగా యామ రవీందర్, బొమ్మకంటి రవీంద్రాచారి, ప్రధాన కార్యదర్శి పాకా మల్లారెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు, యువజన విభాగంగా రాష్ట్ర కో కన్వీనర్ ప్రవీణ్‌లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం, విశేష కృషి చేస్తుందన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతమవుతుందని వారు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం నిత్యం కృషి చేస్తుందన్నారు. ఉద్యమకారుల సంక్షేమ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు పెన్షన్ అమలు చేయాలన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కార్డులు వెంటనే జారీ చేయాలని, దీని కోసం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొట్టాల మల్లేష్, పట్టణ అధ్యక్షులు మారపెల్లి అంజయ్య, మొగిలి, మల్లయ్య, పవన్, జువేద్, రాజయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖులు



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ఇటీవల నూతనంగా హన్మకొండ జిల్లా కాజీపేట ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన పింగళి ప్రశాంత్ రెడ్డిని జమ్మికుంట ప్రాంతానికి చెందిన ప్రముఖులు మంగళవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ గొప్ప మానవతవాదిగా పేరు పొందారని తెలిపారు. అదే సమయంలో జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం నిత్య జనగణ అనే మహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి జమ్మికుంట ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలిపారని ఆన్నారు. అదే విదంగా కాజీపేట ఏసిపిగా ఈ ప్రాంతానికి కూడా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ గొప్ప ఖ్యాతిని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నర్సీని కేదారి, ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, అంబాల ప్రభాకర్ (ప్రభు), జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితం చేద్దాం

### -- ఏసిపి ప్రశాంత్ రెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితం చేద్దాం అని ఏసిపి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే స్కూల్, కళాశాలలో యాంటి డ్రగ్స్ అవేర్నెస్ వీక్ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్య, మంచి ఆహారం, క్రీడా సౌకర్యాలు కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కష్టపడి చదవాలని సూచించారు. ప్రతిరోజూ జాతీయ గీతాన్ని పాడటం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించవచ్చని తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. కమలాపూర్ పోలీసులు డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా వారికి సహకరించాలని కోరారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి సమాచారం ఉంటే 100కు ఫోన్ చేయాలని లేదా 1908కి ఫోన్ చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, ఎంజెపి కళాశాల ప్రిన్సిపాల్ కవిత, ఎంజెపి పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిబి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కమలాపూర్, ప్రభాత వార్త:** టిబి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నాగరాజు ప్రజలకు సూచించారు. కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద టిబి



ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. టిబి కి గురైన వారి కుటుంబ సభ్యులను ఎక్స్ రే పరీక్షల నిమిత్తం టిబి హాస్పిటల్ హన్మకొండకు 102 ద్వారా 11 మందిని రవాణా చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనుమానిత టిబి లక్షణాలు ఉన్న సుమారు 45 మంది నుండి తెమడ పరీక్షలను సేకరించి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, వ్యాధిగ్రస్తులు సకాలంలో వైద్యం పొందితే రోగం నయమవుతుందని తెలిపారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలు కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న ఉచిత మందులు, పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. టిబి వ్యాధిని ముందుగానే గుర్తించి, సరైన చికిత్స అందించడం ద్వారా వ్యాధిని నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ మాధవి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకట్ రమణారెడ్డి, ఎస్‌టిఎస్ శ్రీనివాస్, ఎస్‌టిఎల్ఎస్ జనార్ధన్, ఎల్‌టి చంద్రమౌళి, ఏఎన్ఎంలు రమాదేవి, లావణ్య, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, గోవర్ధన్, రాము, బాబు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మె నోటిస్ అందజేత

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** జూలై 9న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో తాము పాల్గొననున్నట్లు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు సమ్మె నోటిస్ ను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎండి. అజ్జు, ఉపాధ్యక్షులు ఆర్. సరోజన, కోశాధికారి రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బొరగాల కుమార్, సభ్యులు కుమార్, సులోచన, అన్నపూర్ణ, ముక్క బిక్షపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాపాలన

**గత పదేళ్లలో రేషన్ కార్డులను ఇవ్వని బిఆర్ఎస్**

**♦ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి,ప్రభాతవార్త:**

పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్కె గార్డెన్స్ లో పెద్ద పల్లి మండలం, పట్టణానికి సంబంధించిన 480 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక తహాశీల్దార్, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులను నిర్వీర్య చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ రేషన్ కార్డులు మం జూరు చేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన అనే కార్య క్రమంతో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు.గత బిఆర్ఎస్ పార్టీ పేదప్రజలను మోసం చేస్తూ సంక్షేమం విషయంలో ప్రజలను నట్టేటముంచారని విమర్శించారు.అలాగే పది ఏళ్ల రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న ప్రజ లకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తోందని అన్నారు. రేషన్‌కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని, వారికి తీవ్రఅన్యాయం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వా





నిది అని ఆరోపించారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. రేవంత్ సర్కార్ విద్యా, వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని, అలాగే 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహిళా మణులకు మేలు చేస్తున్నామని, పెద్దపల్లి చిరకాల స్వప్నం అయిన బస్సు డిపోను కూడా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరు చేయించుకోవడం జరిగిందని,త్వరలో బస్సు డిపో పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని, అలాగే కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని, రైతుభరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమచేయడం జరిగిందని, రైతు మొహంలో చిరునవ్వు చూడటమే మా ధ్యేయమని అన్నారు. రైతులు పండించిన పంట లో కూడా తరుగు పెట్టి రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని మండిప డ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వా త తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వేళల ప్రజల మద్దతు ఉండాల ని కోరారు. అనంతరం పెద్దపల్లి జిల్లా సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయుతగా ఆర్థిక పునరావాసం కింద రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న రాయితీని 7గురు లబ్ధిదారులకు రూ.3,37,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, సయ్యద్ మస్రత్, గుజ్జుల కుమార్, బండారు రామూర్తి, అరె సంతోష్, కడార్ల శ్రీనివాస్, సింగల్ విండో చెర్మన్ నర్సింహారెడ్డి, సంపత్, కట్కూరి సుధాకర్‌రెడ్డి, ఏడల్లి శంకర్, కలబోయిన మహేందర్,అంజన్‌రావు,బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్,తూముల సుభాష్,పుదరి మహేందర్, కారెంగుల రమేష్, గన్నమనేని తిరుపతి రావు, అరుకటి సంతోష్, ముత్యల నరేష్, జెడల రాజు, తదితరులున్నారు.

## పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి మున్సిపల్ కమిష నర్ ఆకుల వెంకటేష్ సూచించారు. వంద రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, మెడికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడు తూ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో పాత టైర్లు,డబ్బాలు,కొబ్బరిబొండాలు,కూలర్‌డబ్బాల్లో నీరు ఉండకుండా చూసుకో వాని,వర్షపునీరు నిల్వవుండి నీరుపై దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉంటుం దని అన్నారు.దోమల వల్ల మలేరియా,డెంగ్యూ వంటి విష జ్వరాలు సోకి మరణించడం జరుగుతుందని అన్నారు.అన్ని వార్డులో వార్డ్ ఆఫీసర్,ఆర్పీ, ఎఎన్ఎం,ఆశ వర్కర్,అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,అందుకు వార్డు ప్రజలు సహక రించాలని అన్నారు. కూరగాయల మార్కెట్‌లో యాజమానులు మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే మటన్, చికెన్ విక్రయించే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మీ ఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై, మురికాలువల్లో వేయకుండా తడి పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగినేడు పిహెచ్‌సి డాక్టర్ శ్రవణ్, రాఘవాపూర్ పిహెచ్‌సి మమత, ప్రోగ్రామింగ్ ఆఫీసర్ వాణిశ్రీ, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 26న ఎంపిక పోటీలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 26న నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ గ్రౌండ్ ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి విద్యార్థిని, విద్యార్థులు హాజరవుతారని తెలిపారు.

## జూన్ 28న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 28న శనివారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో 40 ఫార్మసిస్ట్, 20 ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 1835 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూన్ 28 ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూం నెంబర్.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7207917714, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## జిడికె 1 సిఎస్‌పిలో సమస్యలను పరిష్కరించండి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




సింగరేణి ఆర్జీ 1 పరిధి జిడికె 1 సిఎస్‌పిలో నెలకొన్న పలు సమస్యల పై గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎస్ఇ ఫైడిశ్వర్‌కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐటియుసి ఆర్జీ 1 డిపార్ట్మెంట్‌ల ఇన్‌చార్జీ సయ్యద్ సోహేల్ మాట్లాడుతూ పలు విభాగాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,ముఖ్యంగా కన్వేయర్ ఆపరేటర్, షంటింగ్ మజ్దూర్, టెండాల్ ప్రమోషన్లు ఇవ్వాలని, చాలా మంది కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా యాక్టింగ్ చేస్తున్నారని, అర్హులైన వారికి ప్రమోషన్‌లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న టెక్నీషియన్, టెక్నికల్ సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ నాయకులు వెంకటరెడ్డి, ఫిట్ కార్యదర్శి బండి మల్లేష్, సహాయ కార్యదర్శి బుడిమె సమ్మయ్యతోపాటు ఎఐటియుసి కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## నిమ్‌లో న్యూ లేబర్ కోడ్స్‌పై శిక్షణ ప్రారంభం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ ఆర్జీ 2 ఏరియాలోని నర్గుండ్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (నిమ్) ఆధ్వర్యంలో పర్సనల్ విభాగం అధికారులకు న్యూ లేబర్ కోడ్స్ అనే అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ప్రారంభంఅయ్యింది. రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. హిందుస్థాన్ అకాడమీ ఆఫ్ లా విశాఖపట్నం నుండి న్యాయవాది వి.పార్వతీశం ఎక్సటర్నల్ ఫ్యాకల్టీగా హాజరై న్యూ లేబర్ కోడ్స్ ముఖ్య అంశాలపై సమగ్రమైన అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.మధుసూదన్ మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్స్ అనేవి కార్మికుల హక్కులు, నిబంధనలు, పరిశ్రమల బాధ్యతల విషయంలో పెరుగుతున్న పారదర్శకతను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు.పర్సనల్ విభాగం అధికారులకు ఈ కోడ్స్ పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండటం ద్వారా సంస్థలో తగిన విధానాలు అమలు చేయడానికి వీలు కలుగుతుందని అన్నారు. ఈ నూతన కోడ్స్ పై స్పష్టమైన అవగాహన వల్ల న్యాయపరంగా, పరిపాలనా దృష్ట్యా, వ్యవహారికంగా దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం కార్పొరేట్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎంలు అరవింద్ రావ్, ఎస్.రమేష్, కిరణ్ కుమార్, అనిల్ కుమార్, డిజిఎం సిమ్ టార్స్ విజయ్ కుమార్, వివిధ ఏరియాల నుండి వచ్చిన పర్సనల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## 25కిలోల బియ్యం అందజేత

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



గోదావరిఖని గణేష్ నగర్‌లో నివసిస్తున్న కట్కోజ్వల సదానందం చారికి మంగళవారం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ బాధ్యులు, పురోహితులు, రామోఘల దామోదర్ శర్మ 25 కేజీల బియ్యం బ్యాగ్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా సదానందం చారి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పరిమితమై ఎలాంటి పని చెయ్యని పరిస్థితుల్లో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ తమ సంస్థను సహాయం కోరగా దామోదర్ శర్మ సహకారంతో ఈ సహాయం అందజేసినట్లు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే సదానందం చారికి ఆర్థిక సహాయం అందించాలని సురభి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ బాధ్యులు చందనాల రాజేష్, 45వ డివిజన్ సంస్థ ఆర్గనైజర్ గడవేన సదానందం తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాతో కాంగ్రెస్ నేతల సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త,

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతున్న రైతు సంబరాలలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రైతును రాజుగా చేయాలన్న గొప్ప సంకల్పంతో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదన్నారు. వ్యవసాయం దండగ అన్న చోటనే వారికి బోనస్ అందిస్తూ భరోసా కల్పిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్, కదారి శంకర్,తొడేటి డేవిడ్,మావురపు రాములు,దుస కైలాషపతి,మార్కెట్ డైరెక్టర్స్ ఈర్ల స్వామి, పెరుమండ్ల



రవీందర్, పతిపాక నరేష్,జక్కుల అనిల్, చుప్పా శ్రీనివాస్, చిలుమూల స్వప్న,గర్షకుర్తి సునీత,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్, మారం శ్రీనివాస్,పెరుక శ్రీనివాస్,హన్మంతు రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షులు కొత్త దామోదర్ రెడ్డి,మారు తిరుపతి రెడ్డి,మచ్చ రమేష్,పెద్ది రాజేందర్,పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్, సంబోజీ సునీల్, చన్ పాషా,బండారి రాజేష్,చాంద్ పాషా, బోడిగె తిరుపతి,నూనె చందు,రాజన్నల తిరుపతి, నరుకుల్ల గంగరాజు,చీకట్ల గంగారాజు, జహంగీర్, మహమ్మద్ రజాక్ నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు

## చంద్ర ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సత్కారం

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్.ఐ**



**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగాపూర్ లో మంగళవారం రోజున చంద్ర ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ఎస్. నందిని, ఆర్. అభినవి మొదలగు పిల్లలకు మరియు పాఠశాల యాజమాన్యంకు షీల్ట్ , శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా వచ్చిన మండల ఎస్.ఐ. మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చక్కని విద్యనందిస్తున్నారని మెరుగైన ఫలితాలు వస్తున్నాయని పిల్లలు పట్టుదలతో చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అలాగే పిల్లలు డ్రగ్స్ కు అలవాటు పడవద్దని గుట్కాలు, మందు, సిగరేట్ లు మొదలగు వాటికి దురంగా ఉండాలని క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో డిజిటల్ విద్యను అందిస్తున్నారని విద్యార్థులందరు ప్రభుత్వ బడులలో చేరి బడులను బలోపేతం చేయాలని పిల్లల తల్లిదండ్రులు అని విదాలా సహకరించి మన ఊరి ప్రభుత్వ బడులకే పిల్లలను పంపించే విదంగా చూడాలని వారు. కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఎన్. శ్రావణ్ కుమార్, మండల సబ్ ఇన్స్ పేక్టర్ రాజ్ కుమార్, చంద్ర ఎడ్యుకేషన్ సొసైటి బాద్యులు సి. రామరాజు, డి. శ్రీహరి, మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల ఉపోదయ మండల సమాఖ్య ,మల్యాల కు చెందిన వాయుపుత్ర సంఘంలోని సభ్యురాలుగా ఉన్న ఆగంతం రాజకుమారి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లో ఆమె పేరిట బీమా ఉన్నందున , మంజూరైన పదిలక్షల చెక్కును మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధితురాలు కుటుంబ సభ్యులకి అందజేశారు, అంతేకాకుండా ఆమె పేరిట సంఘంలో ఉన్న అప్పు రూ, 1,89,202 లను కూడా మాఫీ చేయడం జరిగిందని ఐకెపి ఎపిఎం రాజయ్య తెలిపారు, తెలిపారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, మండల కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రెడ్డి, ఆది రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్



బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్ ముదాం మల్లేశం, నక్క అనిల్, బండి రవి, కిషన్ రెడ్డి, కట్కూరి సురేష్, కొంద బత్తిని అనిల్, నాగులపేట సంజీవ్, పాల్గొన్నారు

## గుండెపోటుతో మాజీ వార్డు సభ్యుని మృతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కళ్ళేపల్లి మధు, గుండెపోటుతో హఠాత్ మరణం చెందారు ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం ఇంట్లోనే గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు కల్లేపల్లి మధు వార్డు సభ్యునిగా ఉన్నప్పుడు తన వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టి మంచి మన్ననలను పొందారు దళిత రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండి తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు ఆనాడు తెలుగుదేశం పార్టీలో మండలంలో క్రియాశీలక పాత్రను నిర్వహించారు అంబేద్కర్ యువజన సంఘం లో కూడా ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు ఆయన మృతి పట్ల చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాజీ మున్సిపల్ వైస్ పర్సన్ గుర్రం నీరజ భూమి రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టె అశోక్ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు

## కామర్స్ , బిజినెస్ మేనేజ్మెంట్‌లో పీహెచ్‌డీ సాధించిన అన్నెమల్ల రమేష్

రామడుగు ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన అన్నెమల్ల రమేష్‌కు తెలంగాణా విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ హైదరాబాదు నుంచి కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ సాధించారు. ఆయన పీహెచ్‌డీ పరిశోధన అంశం ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అండ్ ఎకనామిక్ గ్రోత్ ఇన్ ఇండియా: ఎవిడెన్స్ ఫ్రం డిస్ట్రిక్ట్స్ ఆఫ్ తెలంగాణా స్టేట్'. అన్నెమల్ల రమేష్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎం.కాం పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పార్ట్‌టైమ్ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. ఆయన తన డాక్టరేట్ పరిశోధనను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. డాక్టరేట్ పొందినందుకు ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

చొప్పదండి వార్త

## చోరీ కేసు లో మరో ఇద్దరు నిందితులు అరెస్టు

గంగాధర,ప్రభాత వార్త..



గంగాధర మండలములోని వెంకటయ్యపల్లి గ్రామంలో తేది 08.06.2025న జరిగిన దొంగతన కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 27.5 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.మొదటి విడతగా, తేది 13.06.2025 న తి1 మరియు తి5 నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 20.5 తులాల బంగారంను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపర్చిన పోలీసులు, జైలుకు తరలించారు. తేది 16.06.2025న తి2 పిట్టల అరవింద్ ఫ్/ఎ అంజయ్య, రామారావుపల్లి గ్రామం, చందుర్తి మండలం) ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేయబడింది.తేది 24.06.2025 న ఇదే కేసులో సంబంధమున్న మరో ఇద్దరు నిందితులు తి3 మరియు తి4 ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 4 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. వీరిని కూడా అరెస్ట్ చేసిన అనంతరం జైలుకు తరలించారు.ఇందుకు సంబంధించిన దర్యాప్తును చొప్పదండి సి ఐ ఏ. ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బలంగా కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో బి. వంశీ కృష్ణ (గంగాధర పోలీస్ స్టేషన్), సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ ఐ. నాగరాజు, ఇతర పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను అప్పగించిన పోలీసులు

చొప్పదండి ప్రభాత వార్త,




చొప్పదండి పట్టణానికి చెందిన కళ్లెం బాపురెడ్డి, పులిపాక ప్రభాకర్ తమ సెల్‌ఫోన్లను గత నెలలో ఒకరు , ఈ నెలలో ఒకరు పోగుట్టు కున్నారు. చొప్పదండి పోలీసులకు పిర్యాదు చెయ్యగా , సీఈఐఆర్ పోర్టల్ ద్వార పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి ఇద్దరికి ఎస్సై నరేష్ రెడ్డి, ఏఎస్ఐసమ్మయ్య లు అందచేసారు.ఈ సందర్భంగా టెక్ టీమ్ మహిళా కానిస్టేబుల్ శ్రీజను ఎస్ఐ అభినందించారు.ఎవరైన తమయొక్క సెల్‌ఫోన్ పొగుట్టుకుంటే పిర్యాదు చేయాలనీ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వార గుర్తించి అప్పగిస్తామని ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు.

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన

గంగాధర ఎస్ ఐ.బి వంశీ కృష్ణ



**గంగాధర,ప్రభాత వార్త..** గంగాధర గ్రామంలోనీ మంగళవారం రోజున జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పట్ల,వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల అవగాహన కార్యక్రమం ని గంగాధర ఎస్ ఐ.బి వంశీ కృష్ణ నిర్వహించారు. విద్యార్థు లకు వ్యాసరచన మరియు స్లోగన్ రచన పోటీలు నిర్వహించి. గెలు పొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం. మరియు డ్రగ్స్ వాడకుండా ఉంటామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది

# యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**◆ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థ(బాలురు), మైనార్టీ గురుకుల విద్యా సంస్థ(బాలురు)లో వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదక ద్రవ్యాలు వద్దు. అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలి కలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం




అందించాలని సూచించారు. సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.




# వేములవాడలో రైతు భరోసా సంబరాలు

## స్వీట్లు పంపిణీ చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతులకు అన్ని విధాల లాభం చేకూరుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో పడిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ, రూరల్ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో తెలంగాణా తల్లి చౌరస్తాలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, తోపాటు మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వడం జరిగిందని అన్నారు.తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల నిధులను 70 లక్షల, పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని,అభివృద్ధిపై అవాకులు చవాకులు మాట్లాడినవారు దీనిని చూసి ఇకనైనా తమ బుద్ధి మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు , వైస్ చైర్మన్ రాకేష్, నాయకులు పుల్కం రాజు, కూరగాయల కొమురయ్య, కటుకూరి శ్రీనివాస్, సోయినేని కర్ణాకర్, తోట రాజు, నాయకులు, రైతులు పాల్గొనారు

# నీల గండి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**రుద్రంగి ప్రభాతవార్త:**



రుద్రంగి మండలం మానాల నీలగండి అభయాంజనేయ స్వామి ఆలయంలో అడ్డ బోర్ తండావాసులు మంగళవారం రోజున వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ఆలయ పూజారి ఊర్మాచల్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని స్వామివారికి ప్రత్యేకంగా పూజలు చేసి, హోమం నిర్వహించి, సిరా నైవేద్యంగా పెట్టి భక్తిశ్రద్ధల మధ్య పూజలు చేయడం జరుగుతుందని ,ఆ స్వామివారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పండి పాడిపంటలతో పిల్లా జెల్లా సుఖసంతోషంగా ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అడ్డ బోర్ తండావాసులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో రైతు భరోసా సంబరాలు

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలోనిరుద్రంగి , మానాల రైతువేదిక ల లో రైతు భరోసా సంబరాల్లో బాగంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతున్నలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రుద్రంగి మండల కేంద్రంలోనీ 3,596 మంది రైతులు, 4,88,16,606/ రూపాయలు రైతు భరోసా లబ్ది పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీవో ప్రియదర్శిని, ప్యాక్స్ ఛైర్మన్ చిన్న రెడ్డి, ఏఎంసి డైరక్టర్ గోపిడి రవీందర్ రెడ్డి, ఏఈఓ లు జ్యోతి, వెంకటేష్, తుం జలపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జక్కు వంశీ, బైరా గంగ మల్లయ్య,సుమంతు రాజిరెడ్డి, దాసరి గంగ నర్సయ్య, పుట్కాపు మహిపాల్ రెడ్డి, గండి నారాయణ, రాజిరెడ్డి, నర్సా రెడ్డి, ఇతరులు రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరగా ఉండాలి

**- సిఐ వెంకటేశ్వర్లు**

**చందుర్తి జూన్ 25 ప్రభాతవార్త:**

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జిల్లెల రమేష్ కళాశాల అధ్యాప కులు విద్యార్థులు పాల్గొన్నారు..



# రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి

**◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి**

**చందుర్తి జూన్ 24 ప్రభాతవార్త:**



రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి అన్నారు, రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో రైతుల ఖాతాలో పడిన సందర్భంగా రైతు వేదికలో రైతులతో కలిసి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని విని మండల కేంద్రంలో సంబరాలు జరిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా నిధులు ఇవ్వడం జరుగుతున్నారు, 9000 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో వేయడం జరిగిందన్నారు, 18 నెలల వ్యవధిలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, ఇతర సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసిందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, మ్యాకల గణేష్, దారం చంద్రం, నేతి కుంట జలపతి, దూది శ్రీనివాసరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, బాణాల రవీందర్ రెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి,చంటి ఏసుదాసు, మట్టిమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

**వేములవాడ ప్రభాత వార్త:**

మాస శివరాత్రి సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,పరివార దేవతార్చనలు నిర్వహించారు.సాయంత్రం ఆలయంలోని అద్దాల మండపంలో వైభవంగా మహా లింగార్చన జరిగింది. పూజా కార్యక్రమాన్ని వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు.జ్యోతులను లింగాకారంలో వెలిగించి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి చొరవతో వైకుంఠం రథం మంజూరు

**◆బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేశ్**

**రుద్రంగి ప్రభాతవార్త:**



కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో రుద్రంగి మండలానికి వైకుంఠ రథం మంజూరు కావడం జరిగిందని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగిలోని స్మశాన వాటిక దూరప్రాంతంలో ఉందని ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేయడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి వైకుంఠ రథాన్ని అందజేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గారి కి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత కూరగాయల మార్కెట్ కేంద్రమంత్రి బండి సంజయ్ నిధులతో కట్టడం జరిగిందని,కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ నిధులకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన అదే సిసి రోడ్డు పనులకు మళ్ళీ స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేయడం విడ్డురంగా ఉందని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని ఆరోపించారు.నిరుపేదలకు ఇవ్వాల్సిన పథకాన్ని ఆర్థికంగా ఉన్నవారికి ఇస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే తన ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి చేయడం లేదని కేంద్ర ప్రభుత్వ నిధులతో చేస్తున్నాడని ప్రజలు గ్రహించాలని మోసపూరిత కాంగ్రెస్ మాటలతో 6 గ్యారంటీలను మోసం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కర్ణవత్తుల వేణుగోపాల్, బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్, బోయిని రాజు,గడ్డం రవీందర్, పెద్ది శ్రావణ్,గడ్డం గణేష్ ,గండి శ్రీను,పడాల గజనందు, పడాల నరేష్,బొబ్బిలి గణేష్,అక్కెనపెల్లీ నర్సింగరావు,బోండ్ల వినయ్, మేకల సురేష్,లింగంపల్లి నవీన్ ,లింగంపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# ఇన్చార్జి సిడిపిఓతో కొరవడిన పర్యవేక్షణ

**ఏడాదికి పైగా ఇంచార్జీ సిడిపిఓ విధులు నిర్వహణ**

**మంథని రూరల్,ప్రభాతవార్త:**




మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఏడాదికాలంగా ఇన్చార్జి సిడిపిఓ విధులు నిర్వహిస్తుండటంతో అంగన్వాడీ కేంద్రాలలో అందించాల్సిన సేవల పై పర్యవేక్షణ కొరవడిందని మంథని ప్రాంతం ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇక్కడ పనిచేసిన సిడిపిఓ బదిలీపై వెళ్ళగా ఇన్చార్జి సిడిపిఓ ఏడాదికాలంగా విధులు నిర్వహిస్తున్నారు.దీంతో గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు,బాలింతలకు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం నెరవేరటంలేదు. ఇన్చార్జి సిడిపిఓగా ఉన్న అధికారి పూర్తిస్థాయిలో తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించడంలో విఫలమవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయం పైన జిల్లా అధికారి స్పందించి మంథని సిడిపిఓ కార్యాలయం పూర్తిస్థాయిలో సిడిపిఓ ను నియమించి ఇక్కడ పేరుకుపోయిన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంథని ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

**స్థానికంగా ఉండని పర్యవేక్షణ అధికారులు**

మంథని సిడిపిఓ కార్యాలయం పరిధిలోని సూపర్వైజర్లు స్థానికంగా నివసించకుండా కరీంనగర్,గోదావరిఖని,పెద్దపల్లి లాంటి పట్టణాలలో ఉంటూ ప్రతిరోజు వచ్చి పోతుండటంతో అంగన్వాడి కేంద్రాల తనిఖీలు నామమాత్రంగా సాగుతున్నాయి.ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ఉన్న మంథని పట్టణ కేంద్రంలో ఉండాల్సిన సిడిపిఓతో పాటు సూపర్వైజర్లు ఇతర ప్రాంతంలో ఉంటూ తమకు అనుకూల సమయంలో విధులకు హాజరవుతుండడంతో క్షేత్రస్థాయిలో అంగన్వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ లేకుండా పోతుంది. అధికారుల పర్యవేక్షణ లేమితో ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పక్కదారి పడుతుంది.గ్రామస్థాయిలో అంగన్వాడి కేంద్రాల పైన అనేక ఫిర్యాదులు వస్తున్నను వాటిని సూపర్వైజర్లు గాని సీడీపిఓ గాని పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను అంగన్వాడి కేంద్రాలు చేరుకోలేకపోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సూపర్వైజర్లు సిడిపిఓ తో పాటు అందరూ మంథని పట్టణంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మంథని కి రెగ్యులర్ సీడీపీఓను నియమించాలని మంత్రికి వినతి**

నియోజకవర్గ కేంద్రమైన మంథని లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఇన్చార్జి సిడిపిఓ తో పూర్తిస్థాయిలో పనులు కావడం లేదని ఇక్కడికి రెగ్యులర్ సిడిపిఓ ను నియమించి అంగన్వాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సోమవారం ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు మంథని ప్రజలు కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## అంబులెన్స్ ఏర్పాటు చేసినందుకు జిఎంకు కృతజ్ఞతలు

**టిబిజికెఎస్ జిడికె 11వ గని ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై 24గంటలు అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్న జిఎంకు టిబిజికెఎస్ జిడికె 11వ గని ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. జిడికె 11వ గనిపై ఏదైనా ప్రమాదం జరిగినా, ఆకస్మాత్తుగా కార్మికులు అస్వస్థతతకు గురైనా వెంటనే ఆసుపత్రికి తరలించి త్వరితగతిన వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్ అందుబాటులో 24గంటలు ఉంచాలని టిబిజికెఎస్ తరుపున ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌కు చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించి సంజీవని అంబులెన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. దీనికి గాను జిఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్మికుల సంక్షేమం కోసం, కార్మికులకు సకాలంలో వైద్యం అందించడం కోసం వారు ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం అభినందనీయని పేర్కొన్నారు. సంక్షేమమే ధ్యేయంగా వేసిన అడుగులో భాగమే 24గంటల అంబులెన్స్ సౌకర్యమని తెలిపారు. జిఎం తీసుకున్న నిర్ణయం పట్ల కార్మికులంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో కార్మిక సంక్షేమం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన రైతు భరోసా కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు రైతు భరోసా సంబరాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ తదితర వాటితో అనేకమంది రైతులు లబ్ధి పొందారని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ మాట తప్పకుండా రైతు భరోసా పథకం విజయవంతం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, బిరుదు కృష్ణ, పొన్నాల రాములు, మేకల పోచం, బండారి రమేష్, మీస సత్తయ్య, కోడి కనకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ లాంగ్ టర్మ్ శిక్షణకు జూలై 8 లోగా దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జూలై 8లోగా సివిల్స్ సర్వీసెస్ లాంగ్ టర్మ్2026 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్షా కొరకు ఉచిత శిక్షణకు దరఖాస్తు సమర్పించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ, ఎస్టీ , ఈబీసీ పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం జ్యులై 8 లోపు వెబ్ సైట్ http://www.tgbcstudycircle.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోచింగ్ తరగతులు 2025 జూలై 25 నుండి 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగుతాయని, మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను జూలై 12న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని, మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యూపిఎస్సీ ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడతారని, వారు సంబంధిత పత్రాలతో జూలై 8 లోగా టిజీబీసీ స్టడీ సర్కిల్, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059 నందు దరఖాస్తును సమర్పించాలని సూచించారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, భోజన, రవాణా ప్రయోజనం కోసం నెలకు ఐదు వేలు, బుక్ ఫండ్ నిమిత్తం ఐదు వేల రూపాయలను ఒక్కసారి ఇవ్వబడతాయని, గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాదులో ఉంటుందని, అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు కార్యాలయ వేళల్లో 08782-268686 టెలిఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మైదానంలో అమ్మ పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు సొమారపు లావణ్య ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపల్ జైపాశం, లెక్చరర్స్, బిజెపి నాయకులు, స్కౌట్స్ కలిసి 200లకు పైగా మొక్కలు నాటారు. అదేవిధంగా బస్టాండ్ ప్రాంగణంలో మారేడు, తులసి, ఉసిరి, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుల్వ లక్ష్మీనారాయణ, స్టేట్ ఎస్సీ మోర్చా నాయకులు కాశిపేట శివాజీ, పెద్దపల్లి రవీందర్, మహవాది రామన్న, మాజీ మండల అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్, దాసరి శ్రీనివాస్, మేకల శివ, మేడి రాజు, శ్రవణ్, మంజూల, వనజ తదితరులున్నారు.

# మంథని వార్త

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్**

**మంథని రూరల్,ప్రభాతవార్త:**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీలో రికార్డులను,పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అదికారుల అనుమతి లేకుండా గ్రామంలో ఎటువంటి నిర్మాణపనులు చేపట్టరాదని హెచ్చరించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం చేపట్టాలని గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బందిని ఆదేశించారు. ప్రతిరోజూ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్తసేకరణ జరిపి సేగ్రిగేషన్ షెడ్ కు తరలించి,తడిచెత్తను, పొడిచెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని కార్యదర్శి,మల్టిపర్పస్ సిబ్బందికి సూచించారు. మంచి నీటివాటర్ ట్యాంకును ఎప్పటికప్పుడూ శుబ్రపరచి క్లోరినేషన్ చెయ్యాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.అయన వెంట పంచాయతీ కార్యదర్శి పిడుగు రవి,గ్రామపంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

**ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన బిట్టుపల్లి శివారు రైతులు**

**మంథని రూరల్,ప్రభాతవార్త:**



3మంథని మండలం బిట్టుపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 47 లో నాలుగు దశాబ్దాల నుండి సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూమికి పట్టాలివ్వాలని మంథని తహసిల్దార్ గిరవేన కుమారస్వామికి బిట్టుపల్లి, జిల్లెలపల్లి, సూర్యయ్యపల్లి, కాకర్లపల్లి, ఎక్లాస్పూర్ గ్రామాల రైతులు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా రైతులు మాట్లాడుతూ బిట్టుపల్లి జిల్లెలపల్లి, సూర్యయ్యపల్లి, కాకర్లపల్లి,ఎక్లాస్పూర్ గ్రామాల రైతులు దాదాపు గత 35 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని రైతులు అన్నారు.భూభారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్నప్పుడు అధికారులు తిరస్కరించారని తెలిపారు.సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలసి విషయం తెలుపగా వెంటనే స్పందించిన కలెక్టర్ రైతుల దరఖాస్తులను తీసుకోవాలని మంథని తహశీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారని రైతులు చెప్పారు . పట్టాలు లేక రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తమకు పట్టాలు ఇప్పించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో మంతెన సదయ్య, ఏట అర్జయ్య, ఆర్ల లింగయ్య, తోటపల్లి శంకర్, తోటపల్లి బాపు, కొయ్యాల దుర్గయ్య, జన్నె రవి, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ,నిర్మూలనపై అవగాహన తప్పనిసరి

## సీఐ ఎ. రాం నర్సింహారెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త:



డ్రగ్స్ నివారణ, నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరీ అని విద్యార్థులు ముందుండాలని ధర్మపురి సీఐ ఎ.రాం నర్సింహారెడ్డిఅన్నారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్(ఐపీఎస్) ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోఅంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ధర్మపురి సిఐ ఎ.రాం నరసింహ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరిస్తూ, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి ఎస్ ఐ ఎం. శ్రీధర్ రెడ్డి, ట్రైని ఎస్ ఐ సతీష్ పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## బిల్లులు రాకపోవటం వల్లే మాజీ సర్పంచ్ ఆత్మహత్య

• తాజా మాజీ సర్పంచులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తాజా మాజి సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండటంతో అభివృద్ధి పనులు చేసిన వారు అప్పుల బాధలు లేక ఆత్మహత్య చేసుకుంటున్నారని జగిత్యాల జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నేరెళ్ల గంగరెడ్డి అన్నారు. తాజా మాజీ సర్పంచ్లు గొల్లపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో మండలంలోని బీబీరాజు పల్లి గ్రామానికి చెందిన దాసరి శంకరయ్య సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా మాజీ సర్పంచులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నేరెళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచ్లకు బిల్లులు చెల్లించకపోవటంతో అప్పులు చేసి అభివృద్ధి చేసిన మాజీ సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి వల్లే చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత బకాయిలు చెల్లించకుండా స్థానిక ఎన్నికలు వెళ్తే ఆత్మహత్యలు చేసుకోవడానికి అయినా సిద్ధంగా ఉన్నామని తాజా మాజీ సర్పంచులు హెచ్చరించారు. అభివృద్ధి చేసిన పనులకు బకాయిలు రాకపోవడం వల్లే బి బి రాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య ఆత్మహత్య చేసుకున్నాడని ప్రభుత్వం దాసరి కుటుంబం శంకరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎరవేని రమేష్, మాజీ జెడ్పిటిసి గోస్కుల జలంధర్ ,మాజీ సర్పంచులు బలభక్తుల కిషన్, అలిశెట్టి రవీందర్, ఫ్యాక్స్ చైర్మన్ గందే మాధవరావు,నాయకులు సత్తయ్య, పెంచాల తిరుపతి,క్నా పెల్లి హనుమాన్లు, బోయపాతు గంగాధర్, కొమ్మల జలంధర్, కలకోట సత్యం, తాండ్ర కిరణ్,దావుల రాకేష్, రవీందర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో రైతు భరోసా సంబరాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



వర్షాకాలం పంటకు రైతులకు పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలలో రైతు భరోసాను జమ చేయగా మంగళవారం రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్ వల్ల రైతులకు జరిగిన ఇబ్బందులను గమనించి రైతుల బాధలను తొలగించడానికి రేవంత్ రెడ్డి భూభారతి పోర్టల్ ను ప్రారంభించారన్నారు.ప్రజాపాలన ప్రభుత్వంలో రైతుల బాధలు తీరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,మాజీ సర్పంచులు పురంశెట్టి వెంకటేశం, చిర్ర గంగాధర్ ,మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ లు కొండ వెంకటేష్, అవునురీ శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న, కాసారపు ప్రవీణ్ గౌడ్ ,కొంద్ర గంగారెడ్డి, ఆకుల సుమన్ ,రంగు శీను చెవులమద్ది గంగాధర్ ,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, నల్ల విక్రం రెడ్డి ,తాండ రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాడ సత్తయ్య ,జెరిపోతుల కొమురయ్య మహిళా రైతులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా కోటగిరి వెంకటస్వామి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



టీపీసీసీ లీగల్,హ్యూమన్ రైట్స్,సమాచార హక్కు విభాగం కమిటి రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా మెటుపల్లికి చెందిన మాజీ మండల పరిషత్ అధ్యక్షులు,సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకట స్వామిని నియమిస్తూ,రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేయగా.. మంగళవారం నియామక పత్రాన్ని వెంకటస్వామి అందచేశారు.ఈసందర్భంగా తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కొమిరెడ్డి కరం, నిజామాబాద్ పార్లమెంట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్, జిల్లా లీగల్ సెల్ ఇంచార్జ్ సలీమ్ లకు వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## పుస్తకావిష్కరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్న కుమార స్వామి

ఎండపల్లి ,ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎడపల్లి అపర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నా గమ్యం ఐఏఎస్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాహుల్ హెగ్డే ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్ హైదరాబాద్, డా మామిడి హరికృష్ణ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ , అపర్ణ ఫౌండేషన్ చైర్మన్ ఎడపల్లి హరీష్ ప్రత్యేక ఆహ్వానితులు గా,పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండలం అధ్యక్షులు చెన్న కుమారస్వామి వారి వెంట దావుల రాజు కుమార్ లు పాల్గొని పుస్తకా విష్కరణ చేసారు.తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి డా.ప్రమోద్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా.ప్రమోద్ కుమార్ అన్నారు. గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రాల వారిగా రికార్డులను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని గృహాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.గ్రామాలలో వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని ఎప్పటికప్పుడు రికార్డులను నమోదు చేయాలని సూచించారు.జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం డిపిఓ రవీందర్, వైద్యాధికారీ శ్రీకాంత్, సహాయ మలేరియా అధికారి అయిల సత్యనారాయణ,హెచ్ ఇ శ్రీదర్,సూపర్వైజర్లు మురళీ, శ్యామ్ శ్రీనివాస్, నరేందర్.హెచ్ ఎ స్యనారాయణ వైద్యసిబంది , శ్రీనివాస్, మన్మోహన్, స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్ లత , సుమలత, జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఏఎన్ఎం లు పాల్గొన్నారు

## తోటి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణం లోని 9వ వార్డుకు చెందిన మహమ్మద్ సమీ పెయింటింగ్ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందగా మెట్ పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పి ఓ పి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి సహాయంగా సంఘ అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘ సభ్యులతో కలిసి మృతి చెందిన వ్యక్తి భార్య కు పదివేల రూపాయలను నగదు సహాయం అందించారు.ఈ సందర్భంగా సమీ కొడుకు షాకిర్ మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలబడి సహాయం చేసినందుకు సంఘం సభ్యులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్,క్యాషియర్ మాతంగి శ్రవణ్, చిట్యాల శ్యామ్,కనుక లక్ష్మణ్, రేవాళ్ళ రాజన్న, మద్దూరి శ్యామ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండవచ్చు

చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు

కొనరావుపేటలో పోలీసు మీ కోసం కార్యక్రమంకొనరావుపేట, ప్రభాతవార్త.పెరుగుతున్న ఆధునిక సాంతికేతకు అనుగుణంగా సైబర్ మోసాలు రోజుకో కొత్త తరహాలో జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటేనే వాటిని బారీన పడకుండా ఉండవచ్చని చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువకులు మాదకద్రవ్యాలు గంజాయి ఇలాంటి సేవించి మీ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సప్ ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, అలా చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. యువతగంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సిసి కెమరాల ఏర్పాటు, రోడ్ల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలుఇవ్వవద్దని, ఒకవేళ ఇస్తే ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం

■రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణారావు

■ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సిఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్‌లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్‌లు జే.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండిరగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండిరగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కోఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జ్యూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిట్యలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్, బి.గంగయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కళిందిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెడ్డింగ్ ఫోటోగ్రఫీలో..

# జమ్మికుంట ఫోటోగ్రాఫర్‌కు గోల్డ్‌మెడల్..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కుల గూడెంకు చెందిన ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు రెండు రోజుల పాటు ఐస్‌లాండ్ దేశంలో నిర్వహించిన యువర్ ఫోటో వరల్డ్‌లో తన కెమెరా ద్వారా అత్యంత ప్రతిభను కనబర్చి తీసిన దృశ్యాలను ఐస్‌లాండ్‌లో ప్రదర్శించగా, 18దేశాల నుండి 550మందికి పైగా ఫోటోగ్రాఫర్‌లు పాల్గొనగా, జమ్మికుంట ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు ప్రథమస్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాదించడం పట్ల జమ్మికుంట ఫోటోగ్రాఫర్‌ల సంఘం హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పొనగంటి రాజు మాట్లాడుతూ తాను చిన్ననాటి నుండి ఫోటోగ్రఫీలో మక్కువ పెంచుకుని, ప్రకృతి పరంగా మన చూపుకు కనిపించే దృశ్యాలు ఫోటోలు తీస్తూ వచ్చానని, ఫోటోగ్రఫీని వృత్తిగా ఎంచుకుని, ఫోటోస్టూడియో పెట్టుకోవడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రకృతి పరంగా మనకు కనిపించే దృశ్యాలను ఫోటో షూట్ చేసి భద్రపర్చి, ఐస్‌లాండ్‌లో నిర్వహించిన పోటీలలో ప్రదర్శించడం జరిగిందన్నారు. ప్రకృతి పరంగా వెడ్డింగ్ ఫోటోగ్రఫీ గ్రామీణ వాతవారణంలో, కొండకోణల్లో, వాగువంకల్లో, జలపాతాల్లో తీసిన అనేక దృశ్యాలను ఐస్‌లాండ్‌లోని ఫోటో ప్రదర్శనలో పోటీకి నిలిపానని, ఆ ఫోటోకు ప్రథమ బహుమతి రావడం, గోల్డ్ మెడల్ వారు ఇవ్వడాన్ని తనకు ఆనందంగా ఉందన్నారు. 18దేశాల నుండి భారతదేశం, తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణం రాజుకు గోల్డ్‌మెడల్ రావడం పట్ల రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మన్‌కుమార్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు రాజుకు గోల్డ్‌మెడల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

# అధికారులు సమన్వయంతో పని చేయండి

## ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

అధికారులు ఎవరికి భయపడకుండా మీరు చేస్తున్న ఉద్యోగానికి సరియైన న్యాయంతో పాటు, సమన్వయంతో పనిచేయాలని కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఉద్యోగులకు సూచించారు.ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్ర శేఖర్ అధ్యక్షతన మండల అధికారులతో సాధారణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని పలు అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షకాలం దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని కొన్ని గ్రామల్లో గత వర్షాలకు తెగిపోయిన చెరువు కట్టల మరమ్మత్తులు ఇప్పటికీ చేయలేదని, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, రాబోయే వర్షాకాలంకు ముందు వాటిని పూర్తి చేయాలని ఇరిగేషన్ మంత్రి మాట కూడా అధికారులు వినడం లేదన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకొని చెరువుల మరమ్మత్తు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు నిజాయి తీగా పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఎలాంటి అంటకలు లేకుండా చూడాలని కోరారు. పెండింగ్ లో ఉన్న నూతన రేషన్ కార్డ్ లో త్వరితగతిన



పూర్తిచేయాలని తెలిపారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతు గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పట్ల అలసత్వం వహిస్తున్నారని, మెజారిటీ గ్రామాల్లో శానిటైజేషన్ జరగడంలేదని అన్నారు. గ్రామాల్లో నిర్వ హించే శుభ్రత కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నానని, అధికారులు తన ఉద్యోగానికి సరియైన న్యాయం చేయాలని, పల్లె ప్రకృతి వనాలను కాపాడాలని, కార్యదర్శులకు సూచించారు. పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వస్తున్నాయని వాటి గురించి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసిల్దార్ వరప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

⊙ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

పెగడపల్లి, ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రోస్టింగ్ పత్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి అందజేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా నెరవేరుస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల ఊబిలో నుండి తేరుకునేందుకు కొంత సమయం పడుతుందని అన్నా రు. రైతులకు రూ .రెండు లక్షల రుణమాఫీ, రైతులందరికీ రైతు భరోసా అందించామని రైతుల సంక్షేమం కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ధర్మపురి నియోజవర్గంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం నాకు ఇచ్చిన మంత్రి పదవిని ప్రజల సంక్షేమం కోసమే ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డి ఆర్ డి ఓ రఘువరన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ మహేందర్, నాయకులు తాటిపర్తి శోభరాణి,ఒరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, సింగసాని విజయలక్షి ్మ స్వామి, పూసాల తిరుపతి, మందపల్లి అంజయ్య, తడగొండ రాజు, చెట్ల కిషన్, అమీర్ శెట్టి మల్లారెడ్డి, ఇస్లావత్ రవి నాయక్,దీకొండ మహేందర్, కుంచె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం రైతులకు నూతన సాంకేతిక వేదికల్లో రైతు నేస్తం సీఎం రేవంత్ రెడ్డితో ముఖాముఖీ సందర్భంగా జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1600 రైతు వేదికల్లో మంగళవారం రోజున 6లక్షల మంది రైతులతో ముఖ్యమంత్రి తో ముఖాముఖిగా రైతు నేస్తం కార్యక్రమం జరిగిందని రైతులకు అండగా రేవంత్ సర్కార్ ఉంటుందన్నారు రైతులను ఆర్థికంగా బలోపేతం చేసి పెట్టుబడి భారం కాకుండా రైతు భరోసా తో పాటు యువకులు మహిళలు కు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో యువకులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఇస్తూమహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేసే దిశగా మహిళలు కు బస్సు లు సోలార్ యూనిట్ లు డ్రోన్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి,మాజీ ఏఎంసీ చైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి ఎంపీఓ వాసవి ఏవో వినీల తిరుపతి నాయక్ ఏపిఎం గంగాధర్మాజీ సర్పంచ్ గోడిసెల గంగాధర్ రాజేశ్వర్ రెడ్డి మల్లేష్ నారాయణ రాజీ రెడ్డి ప్రవీణ్ రావు కుసరి అనిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించండి

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కోరారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వారు ముఖ్యమంత్రి గారిని కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, వాకిటి శ్రీహరి గారితో పాటు కలసి వినతి పత్రం అందజేశారు..ఆధునిక గోశాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామంలో 40 ఎకరాల స్థలం గుర్తించినట్టు ముఖ్యమంత్రి గారి దృష్టికి విప్ తెచ్చారు.గోశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, సరిపడ వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు..

## అవగాహనతోనే సైబర్ నేరాల బారీన పడకుండా ఉండవచ్చు

**చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు**

**కొనరావుపేటలో పోలీసు మీ కోసం కార్యక్రమం**

కొనరావుపేట, ప్రభాతవార్త:



పెరుగుతున్న ఆధునిక సాంతికేతకు అనుగుణంగా సైబర్ మోసాలు రోజుకో కొత్త తరహాలో జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటేనే వాటిని బారీన పడకుండా ఉండవచ్చని చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువకులు మాదకద్రవ్యాలు గంజాయి ఇలాంటి సేవించి మీ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సప్ ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, అలా చేస్తే మీ ముబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు. యువతగంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సిసి కెమరాల ఏర్పాటు, రోడ్ల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలుఇవ్వవద్దని, ఒకవేళ ఇస్తే ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## జర్నలిస్ట్ దత్తు రెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దత్తురెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాజం కోసం నిరంతరం తపించే ఒక మంచి జర్నలిస్ట్ ను కోల్పోవడం బాధాకరం. అనతికాలంలోనే ఒక మంచి జర్నలిస్ట్ గా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సరస్వతి పుష్కరాలు విజయవంతం కావడంలో ఆయన సహకారం మరువలేనిది. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట జూన్ 24 ప్రభాతవార్త రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా అన్నారు , రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో రైతుల ఖాతాలో పడిన సందర్భంగా మండల కేంద్రంలో సంబరాలు జరిపి రైతులకు స్వీట్లు పంపిణీ చేశార, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా నిధులు ఇవ్వడం జరుగుతున్నారు, , 18 నెలల వ్యవధిలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, ఇతర సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసిందన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ మార్కెట్ డైరెక్టలు రాజు, ప్రభాకర్ రెడ్డి. వాళ్య నాయక్ సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్ చందనగిరి గోపాల్ మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహా చారి గొట్టే రుక్మిణి మానక సత్యం బోయిన లింబయ్య ప్రదీప్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు మ్యాకల గణేష్, దారం చంద్రం, నేతి కుంట జలపతి, దూది శ్రీనివాసరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, బాణాల రవీందర్ రెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి,చంటి ఏసుదాసు, మట్టిమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం

చందుర్తి జూన్ 24 ప్రభాతవార్త :



చందుర్తి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రాధను మండల పరిషత్ ఉద్యోగులు మంగళవారం ఘనంగా సన్మానించారు, ఎంపీ ఓ ప్రదీప్, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి వినయ్ కుమార్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి మండల పంచాయత్ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ఘనంగా రైతు భరోసా వేడుకలు

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండల కేంద్రంలో రైతు సంబరాల ను మంగళవారం ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా రైతు వేదిక ప్రాంగణం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ల చిత్ర పటాలకు పాలభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, సారంగాపూర్ మండలం యువజన ప్రధాన కార్యదర్శి చేకుటీ శేఖర్, కాంగ్రెస్ నాయకులు ్నయడి ఇబ్రహీం, నరసింహారెడ్డి,సత్యం రెడ్డి, రామడుగు రవి, కోక్కు గంగారం,బాస మల్లయ్య, రాజారెడ్డి, ఆశ రెడ్డి, బుచ్చిరెడ్డి పెద్దిరెడ్డి, సామి రెడ్డి, మోత్కూరి రమేష్ గౌడ్, పూరెల్ల శ్రీనివాస్,దీటి శేఖర్, ఎండి చోటు మియా బేర మహేష్ రైతులు మహిళలు తదితరులు

## బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులుతీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మ కు భక్తులు ఒడిబియ్యం, కళ్ళు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్ లను ఈఓ పర్యవేక్షి ంచారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4 గంటల సమయం పట్టింది.

## వార్తకు స్పందన

**న- లో లెవెల్ బ్రిడ్జిని పరిశీలించిన డి ఈ**

**-మరమ్మత్తు కు నిధులు మంజూరు**

ప్రభాతవార్త కొనరావుపేట:



కలెక్టర్ సారు జర చూడండి.ప్రమాదకరమైన లో లెవెల్ బ్రిడ్జి అనే శీర్షికన మంగళవారం ప్రబాత వార్తలు ప్రచురించగా వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్ అండ్ బి డిఈ వరప్రసాద్‌కు లో లెవెల్ బ్రిడ్జికి తాత్కాలిక పనులు చేపట్టాలని ఆదేశించారు మంగళవారం డిఈ పరిశీలించి ఈ బ్రిడ్జిపై తాత్కాలికంగా నిర్మాణం చేపట్టడానికి కాంట్రాక్టర్ కు ఆదేశించారు ప్రబాత వార్తకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు రోడ్ల శాఖ డి ఈ వెంట సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి భాజపా రాష్ట్ర నాయకులు గోట్టే రామచంద్రం జింక వెంకటి ఆయన వెంట ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాల వాహనాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

ప్రభాతవార్త కొనరావుపేట:



ప్రైవేటు పాఠశాలకు మా గ్రామం నుండి పంపించమని మంగళవారం మండలంలోని మట్టిమల్ల గొల్లపల్లె గ్రామస్తులు ప్రైవేటు పాఠశాలకు వెళ్లే వాహనాన్ని అడ్డుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గోపు పరుశరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య పిల్లలకు యూనిఫామ్ పాఠ్య పుస్తకాలు అందజేస్తున్నారని మన గ్రామంలోనే మెరుగైన విద్య ఆంగ్ల విద్య కూడా అందజేస్తున్నారని మీరు మీ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేయవద్దని ఆయన గ్రామస్తులను కోరారు

## తీర్థయాత్రలకు రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని వ్యతిరేకిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇరాన్‌పై అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని వ్యతిరేకిస్తూ జిల్లా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భాగంగా గోదావరిఖని చౌరస్తాలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎన్.బిక్షపతి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.కృష్ణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు తోకల రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ (చంద్రన్న వర్గం) కె.విశ్వనాథ్‌లు మాట్లాడుతూ ఇరాన్‌పై సామ్రాజ్యవాద అమెరికా చేసిన బాంబు దాడులను ఖండిస్తూ భారత వామపక్ష పార్టీలు దేశవ్యాప్త నిరసన తెలపడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేస్తూ ఇరాన్ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే విధంగా అమెరికా దాడులకు పాల్పడుతుందని అన్నారు. ఇరాన్ అణు



ఆయుధాలు తయారు చేస్తుందని అనడానికి తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. అంతర్జాతీయ అణు శక్తి సంస్థ, ఇంటలిజెన్స్ సంస్థలు వెల్లడిరచిన కూడా అణు ఆయుధాలు తయారు చేస్తుందన్న నెపంతో ఇరాన్‌పై అమెరికా దాడికి పూనుకోవడం ఉద్రిక్తలను రెచ్చగొట్టడం ఇరాన్‌ను ధ్వంసం చేయడం పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికి అమెరికా ఈ దుశ్చర్యకు పాల్పడిందన్నారు. ఇది ప్రపంచ శాంతికి భంగం కలిగించడంతోపాటు పశ్చిమాసియాపై ఆధారపడు తున్న భారత్ వంటి దేశాలపై కార్మికులపై సాధారణ ప్రజల జీవనోపాధి పై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. సామ్రాజ్యవాద అమెరికా దుశ్చర్యను భారత ప్రభుత్వం ఖండిరచాలని అమెరికా ఇజ్రాయిల్ అనుకూల విదేశాంగ విధాన వైఖరిని విడనాడి యుద్ధాన్ని ఆపడంలో భాగస్వామి కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఈ.నరేష్, బి.అశోక్, నరిమెట్ల నరసయ్య, జి.సత్యనారాయణరెడ్డి, ఐ.రాజేశం, దాముక లచ్చయ్య, ఎం.దుర్గయ్య, ఎం.కొమరయ్య, జి.తిరుపతి, మల్లేష్, పెండ్యాల ఓదెలు, ఎర్ర రవికుమార్, గూడూరు వైకుంఠం, పేరు మహమ్మద్, రాయమల్లు, అంజయ్య, శ్యామ్, డి.తిరుపతిలతో పాటు 50 మంది వామపక్ష పార్టీల సభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## జూలై 9 దేశ వ్యాపిత సమ్మె మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాగా నిలవాలి

దేశ కార్మిక వర్గం మోడీ ప్రభుత్వం విధానాలపై పోరాడాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

జూలై 9 దేశ వ్యాపిత సమ్మె మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాగా నిలవాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పారిశ్రామిక సదస్సు మంగళవారం జరిగింది. జూలై 9న జరిగే దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులకు ముందుగా సమ్మె నోటీస్ ఇచ్చారు. ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, టియుసిఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, ఐఎఫ్‌టియు పెద్దపల్లి



జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కే.విశ్వనాథ్, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రత్నకుమార్ హాజరై మాట్లాడారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నదని, దశాబ్దాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను హరిస్తున్న సమయంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఎంతగానో ఉన్నదని అన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటనను మరింతగా ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9వ తేదీన తేదీన అన్ని సంఘాల నాయకత్వంలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. దేశ కార్మిక వర్గం ఐక్యంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను నూటికి నూరు శాతం విజయవంతం చేసి మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక ఇవ్వాలని ఈ సమ్మె మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఇనుగాల రాజేశ్వర్, ఐ.రాజేశం తదితరులున్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయకుంటే ఢల్లీ ముట్టడికి పిలుపునిస్తాం

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

గోదావరిఖని, ప్రభాతవార్త:

మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్‌లో కర్రె గుట్టలో ఉన్న ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ, గిరిజన ప్రజలను చంపుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీలతో కలిసి ఢల్లీ ముట్టడికి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర కార్యదర్శి కనకరాజులతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను,



ఆదివాసీ గిరిజన ప్రజలను మారణహోమం సృష్టించి చంపుతుందని ఆయన విమర్శించారు. ఛత్తీస్గఢ్‌లో కర్రె గుట్టలో ఉన్న మావోయిస్టుల తోపాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమాయక ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టులు ఈ దేశ ప్రజలని, వారు ఎక్కడ నుండో రాలేదని, ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం మావోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేత కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీలతో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని ఢల్లీ ముట్టడికి పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా దేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26 లోపు సిపిఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహాసభలను జరుపు కోవాలని, నూతన నాయకత్వంతో దేశ వ్యాప్తంగా ప్రజల సమస్యల్ని పరిష్కరించడం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, మార్కాపురి సూర్య, తొడుపునూరి రమేష్ కుమార్, సిరిసిల్ల మల్లేష్, పడాల కనకరాజు, ఎంఎ గౌస్, గంగారపు చంద్రయ్య, ఉప్పులేటి తిరుపతి, అబ్దుల్ కరీం, గజెపాల్ రెడ్డి, కల్వల జగన్, చిలుముల రాజయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంను సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె.స్వప్నారాణి తన బృందంతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ప్రశాంత వాతావరణంలో వృద్ధులకు పాజిటివ్ దృక్పథంతో ఉన్నారని, అందరినీ పేరుపేరునా పలకరించి సౌకర్యాల గురించి




తెలుసుకున్నారు. ఇంత చక్కటి ఆశ్రమం నడిపిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జాకో సత్యనారాయణ, రాంచందర్ రావు, సీతారాంరెడ్డి తదితరులున్నారు.

## వికసిత్‌భారత్ రచ్చబండ అమ్మపేరు తో మొక్క నాటే కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బిజెపి జనగామ మండల ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు మచ్చ విశ్వాస్ నేతృత్వంలో 11 సంవత్సరాల మోడీ పాలనపై వికసిత్ భారత్ రచ్చబండ, అమ్మపేరు తో మొక్క నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11సంవత్సరాలుగా దేశంలో 11కోట్లకు పైగా గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచిత రేషన్‌ను పంపిణీ చేస్తున్న ఘనత మోడీదేనని, రామగుండంలో ఆర్ఎఫ్‌సిఎల్ ప్రారంభించి తెలంగాణలో ఎరువుల కొరత తీర్చారని, నారిశక్తితో 33శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిందని, మధ్య తరగతి కుటుంబాలకు 12.75లక్షల వరకు ఆదాయపన్ను మినహాయించిందని, ముద్ర యోజనతో చిరు వ్యాపారులకు చేయూత అందించిందని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశంగా భారత్‌ను చేయడమే లక్ష్యంగా మన సైనిక సామర్థ్యాలు పెంచారని అన్నారు. దేశ అంతర్గత రోడ్ల నిర్మాణం ద్వారా ఆర్థిక వృద్ధి జరగాలని జాతీయ రహదారుల నిర్మాణం చేయడం జరిగిందని, దాని ద్వారా ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ దేశహితం కోసం పని చేస్తున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ అని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జనగామ మండలం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య అధ్యక్షత వహించగా రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి, వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ కోమల మహేష్, ముస్కుల భాస్కర్ రెడ్డి, మండలాల అధ్యక్షులు ఐత పవన్ కుమార్, అపర్ణ, సిలివేరి అంజి, ఒనకర్ భరత్, కళ్లెపల్లి శ్రీనివాస్, మాదారబోయిన రాకేష్, ఆకాష్ గౌడ్, కురుమూల సంజీవ్, పల్లె రాజయ్య, పల్లె లింగయ్య, మేకల శ్రీనివాస్, కళ్లెపల్లి తిరుపతి, మరియా, సుశీల, సుమిత్ర, కిష్టమ్మా, స్వాతి, సుజాత, నవీన్, రఘు, దీక్షిత్, తరుణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక చికిత్స అందించడం ఒక సేవ లాంటిది

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక చికిత్స అందించడం ఒక సేవ లాంటిది అని, అయితే స్థాయికి మించి చికిత్సలు చేయవద్దు అని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి అన్నారు. సమీకృత జిల్లా కార్యాలాయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని గ్రామీణ ప్రథమ చికిత్స (ఆర్ ఎం పి) కేంద్ర నిర్వాహకులకు సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజక్షన్, ఐవి ఫ్లూయిడ్స్ పెట్టవద్దు అని అన్నారు. టైఫాయిడ్, జాండిస్, డయేరియా, డెంగ్యూ జ్వరం కేసులను గుర్తిస్తే వైద్య శాఖకు తెలియ జేయాలని అన్నారు. వాటి నివారణ చర్యలు వెంటనే తీసుకుంటామని అన్నారు. ఈ కేసులను ఆ ఏరియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు పంపాలని, వారికి చికిత్స అందించి అవసరమైన వారిని అన్ని వసతులు కలిగిన జనరల్ ఆసుపత్రి, రామగుండంకు పంపిస్తాం అని అన్నారు. ఉచితంగా వైద్యం పొందవచ్చు అని అన్నారు. ప్లేట్ లెట్స్ సెపరేటు చేసే యంత్రాలు, రక్తనిధి కేంద్రం, స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారు అని అన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఓదెల ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఓదెల మండలం లోని పొత్కపల్లి , ఓదెల రైతు వేదిక వద్ద రైతుల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఓదెల మండల కేంద్రంలోని రైతులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు రైతు వేదికలలో వ్యవసాయ అధికారులతో కలిసి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు వేడుకలలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం , రైతు సంక్షేమం కోసం పాటుపడుతూ రైతుల కళ్ళల్లో ఆనందం చూసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు మండలంలోని రైతు భరోసా పథకం మొత్తం రైతులు 14826 రైతులు రైతు భరోసా నగదు 16 ,18 ,17, 005 రూపాయలు కాగా మొత్తం రైతు భరోసాకు జమ అయిన రైతుల సంఖ్య 13956 రైతులకు నిజమైన రైతు భరోసా రూపాయలు 15 కోట్ల 76 లక్షల 61 440 లు జమ అయ్యాయాన్ని అదేవిధంగా మిగతా రైతులకు రైతు భరోసా రూపాయలు జమ అవుతాయని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. యూత్ మండల అధ్యక్షుడు సిరి శెట్టి రాహుల్ గౌడ్. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. చీకట్ల మొండయ్య. అంబాల కొమురయ్య పడాల రాజు నాయకులు రెడ్డి రజనీకాంత్ గౌడ్. నీళ్ల శీను.రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఉన్న అసిస్టెంట్ కుక్ రెండు పోస్టుల కు పూర్తిస్థాయిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోస్టుల గాను ఈనెల :25:6:2025 నుండి 26:6:2025 వరకు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో నివసిస్తున్న పదవ (10 ) వ తరగతి ఉత్తీర్ణత పొంది, 18 సంవత్సరాలు నిండిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మహిళా అభ్యర్థులు తమ యొక్క బయోడేటా ఫారం తో పాటుగా ఆధార్ కులము, నివాసము ధ్రువీకరణ పత్రాలతో పాటుగా పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫి కండక్ట్ సర్టిఫికెట్లను కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కు అందజేయాలని వారు కోరారు.

## జూన్ 28న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 28న శనివారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో 40 ఫార్మసిస్ట్, 20 ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైనీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 1835 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూన్ 28 ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూం నెంబర్.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్తులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7207917714, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## సిపిఐ నగర కార్యదర్శిగా కనకరాజ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రామగుండం నగర కార్యదర్శిగా కె.కనకరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక భాస్కర రావు భవన్‌లో ఏర్పాటు చేసిన నగర కౌన్సిల్ సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కె.కనకరాజ్ నగర కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించారు

## కలెక్టర్ ఆదేశాలతో హద్దు రాళ్ల తొలగింపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి మండలంలోని చందపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో ఈద్గా వద్ద ఉన్న 1699 సర్వే నెంబర్‌లోని 8గుంటల ప్రభుత్వ భూమిని కొంత మంది అక్రమార్కులు ఆక్రమించి సొమ్ము చేసేందుకు చదును చేసి విక్రయించేందుకు ప్రయత్నించారు. జిల్లా పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫిర్యాదు చేయగా, తక్షణమే స్పందించి, తహశీల్దార్‌ను ఆదేశించారు. దీంతో తహశీల్దార్ డి.రాజయ్య ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం సర్వే చేసి అది ప్రభుత్వ భూమిగా గుర్తించి అందులో అక్రమార్కులు ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొలగించారు. ఆపై ప్రభుత్వ భూమిగా తెలియజేస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ డి.రాజయ్య హెచ్చరించారు. ఎవరైనా భూములు కొనుగోలు చేసే ముందు దాన్ని పూర్తి స్థాయిలో విచారణ చేసుకొని, తదుపరి కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ భాను కుమార్, సర్వేయర్ సునీల్ ఉన్నారు. అదే విధంగా పెద్దపల్లి రెవెన్యూ శివారు లో సర్వే నంబర్ 1698లో 25 గుంటలు, సర్వే నంబర్ 1699లో 8.గుంటలు, సర్వే నంబర్ 1701లో 17 గుంటలు, సర్వే నంబర్ 1715లో 24గుంటలు, సర్వే నంబర్ 1720లో 3ఎకరాల 13గుంటలు, పెద్దపల్లి రెవిన్యూ విలేజ్ శివారులోని సర్వే నంబర్ 1లో 6 ఎకరాల 18 గుంటలు, సర్వే నంబర్ 5 బండారి కుంటలో 3 ఎకరాల 22 గుంటలు, సర్వే నంబర్ 12లో 24 గుంటలు, తాళ్లకుంట చెరువు సర్వే నంబర్ 31లో 9 ఎకరాల 19 గుంటలు, సర్వే నంబర్ 66లో 1 ఎకరాల 18.5 గుంటలు, సర్వే నంబర్ 96లో 2 ఎకరాల 10 గుంటలు, సర్వే నంబర్ 110లో 35 గుంటలు, శ్రీసీతారామస్వామి వారి దేవాలయం సర్వే నంబర్ 121లో 19 గుంటలు, సర్వే నంబర్ 184 11 గుంటలు, సర్వే నంబర్ 226లో 09 గుంటలు భూమి కూడా ఆక్రమణకు గురైన ఆ వ్యక్తి ఫిర్యాదు పేర్కొన్నారు. దీనిపై కూడా అధికారులు సమగ్ర విచారణ జరుపునున్నట్లు తెలిపారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మొబైల్

**బాధితునికి అప్పగించిన ఎస్ఐ.దీకొండ రమేశ్**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లు అనిల్ ఎస్సైకి తెలుపగా అతని ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నెంబర్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సిఈ ఐఆర్ . జీవోవి.ఐఎన్ వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయగా సిఈఐఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసి ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ఫోన్ ను రికవరీ చేసి అట్టి సెల్ ఫోన్ ను మంగళవారం ఎస్సై రమేష్ పోలీసు స్టేషన్ వద్ద బాధితుడు అనిల్ కు సుమారు 28 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ అందజేశారు అనంతరం ఎస్ ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లయితే వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ ను వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ఫోను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు మొబైల్ ఫోన్ తీసుకున్న బాధితుడు అనిల్ ఎస్సై కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ నగర కార్యదర్శిగా కనకరాజ్

గోదావరిఖని, ప్రభాతవార్త:




భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రామగుండం నగర కార్యదర్శిగా కె.కనకరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక భాస్కర రావు భవన్‌లో ఏర్పాటు చేసిన నగర కౌన్సిల్ సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కె.కనకరాజ్ నగర కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## దేవాలయంలో మొక్కలు నాటిన బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనూరు గ్రామంలో బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కొలనూరు గ్రామంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అలాగే నాయకులు దేవాలయంలో మొక్కలు నాటారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో వివిధ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు నాగరాజు ఎలిగేడు మాజీ మండల అధ్యక్షులు నారాయణస్వామి సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి మహేందర్ కొలనూరు మాజీ సర్పంచ్ కైరునిస తాజ్ పుల్ల సదయ్య అనిల్ రావు దాత రాకేష్ సత్యం రెడ్డి శంకర్ బిక్షపతి కొంగర అనిల్ తదితర ముర్చ నాయకులు బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నేత్రదాత చంద్రయ్య సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త:



నేత్రదాత ఎంబాడి చంద్రయ్య సంస్మరణ సభను వారి స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొని ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు ,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్ ధన్యవాదాలు తెలిపారు.